తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :218 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 21 గురువారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur




జైశంకర్ అనుభవజ్ఞుడైన

## దౌత్యవేత్త మాత్రమే కాదు

ప్రపంచంలో భారతదేశం పాత్రను బలోపేతానికి గణనీయమైన కృషి

ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ప్రశంసలు

**న్యూఢిల్లీ, నవంబర్ 20తెలుగు వెలుగు:**

బ్రెజిల్‌లో జరుగుతున్న జీ20 సదస్సులో ఆసక్తికర ఘట్టం చోటుచేసుకుంది. భారత విదేశాంగ మంత్రి డా.ఎస్.జైశంకర్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య జరిగిన భేటీలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. వివరాలు 2లో

కాంగ్రెస్ నేత చిదంబరానికి

## హైకోర్టులో ఊరట

జనవరి 22కి వాయిదా

**న్యూఢిల్లీ, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

వివరాలు 2లో



పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే

# నొప్పెందుకు

అసెంబ్లీకి
వచ్చే దమ్ముందా కెసిఆర్
రుణమాఫీపై చర్చ చేద్దామా
నీవెంత అభివృద్ధి చేశావో..
నేనెంత చేశానో చర్చిద్దాం
కెటిఆర్ ఎందాక ఎగురుతాడో చూస్తా
రంగనాయక్ సాగర్ భూముల్లో
హరీష్ రావు ఫామ్‌హౌజ్
అందిరి లెక్కలు తీస్తున్నాం..
.అవినీతికి పాల్పడ్డవారి భరతం పడతాం
వేములవాడ విజయోత్సవ సభలో
సిఎం రేవంత్ విమర్శలు

స్థానిక ఎన్నికల్లో
మీ సంగతి
మరోమారు
చూస్తాం



**వేములవాడ,నవంబర్20 తెలుగు వెలుగు:**

ప్రజలనే కాదు.. వేములవాడ రాజన్ననూ కేసీఆర్ మోసం చేశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణమాఫీని అభినందించాల్సింది పోయి విమర్శిస్తారా? మీరు చేసిన రుణమాఫీ.. మేము చేసిన రుణమాఫీ వివరాలు బయటకు తీసి చర్చకు పెడదాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రుణమాఫీ లెక్కలు తీసి చూపిస్తాం. పదేళ్లలో మీరు చేయలేని పని మేం చేస్తుంటే మీకు నొప్పి ఎందుకు? మీ నొప్పికి మా కార్యకర్తల దగ్గర మందు ఉంది.. త్వరలోనే పెడతారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ సంగతి తేలుస్తాం అంటూ సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. వివరాలు 2లో

## గద్దెనెక్కేందుకు ఇష్టారీతిన హామీలు

హిమాచల్ సర్కార్ తీరుపై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,నవంబర్20తెలుగు వెలుగు:**

గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కి రాష్ట్రాన్ని దివాలా తీయించిన హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ సర్కారుకు మరో భంగపాటు ఎదురైన సంగతి తెలిసిందే. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తుకు హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ భవనాన్ని వేలం వేసి బకాయిలు తీర్చేసుకోవాలని సదరు కంపెనీకి సూచించిన విషయం విదితమే.ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. చేతికందినన్ని అప్పులు చేయడం.. ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణమన్నారు. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు.. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు అని కేటీఆర్ పేర్కొన్నారు. గ్యారెంటీలు అమలు చేయలేక, గంజాయి కూడా అమ్మకునే పరిస్థితి మొన్న! మీరు చెల్లించాల్సిన అప్పు తేల్చకపోతే, ఢిల్లీలో మీ హిమాచల్ భవన్‌ను జప్తు చేస్తాం అని హైకోర్టు నేడు తీర్పునిచ్చింది. ఎంత సిగ్గుచేటు? అని కేటీఆర్ మండిపడ్డారు.



కేబీఆర్ పార్కు వద్ద వాకింగ్ చేస్తున్నప్పుడు

## ఎందుకు అరెస్టు చేశారు..?

ఉగ్రవాదిలా ఎందుకు అదుపులోకి తీసుకున్నారు..?

నరేందర్‌రెడ్డి అరెస్టుపై ప్రశ్నించిన హైకోర్టు

**హైదరాబాద్, నవంబర్ 20 తెలుగు వెలుగు:**




లగచర్ల ఘటనలో తనను అరెస్టు చేసి రిమాండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. రిమాండ్ ఆర్డర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టు వాదనలు విని.. తీర్పును రిజర్వ్ చేసింది. వివరాలు 2లో



## అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి

వరంగల్ మీటింగ్‌లో

తిట్ల పురాణం తప్ప ఏముంది

కెసిఆర్ కలుపుమొక్క కాదు..కల్పవృక్షం

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**మహబూబ్‌నగర్,నవంబర్20తెలుగు వెలుగు:**

సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువని అంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్రావు విమర్శలు గుప్పించారు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను.

వివరాలు 2లో

## కేసీఆర్, కేటీఆర్‌లను టచ్ చేస్తే తెలంగాణ రాష్టం అగ్గి

సిఎం రేవంత్ భాష మార్చుకోవాలన్న జీవన్ రెడ్డి

**నిజామాబాద్,నవంబర్20తెలుగు వెలుగు:**



కేసీఆర్, కేటీఆర్‌లను టచ్ చేస్తే తెలంగాణ రాష్టం అగ్గిపాలవుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ జీవన్ రెడ్డి హెచ్చరించారు.సీఎం రేవంత్ రెడ్డి ముందు తన గ్రామంలోని సంగతి చూసుకుంటే చాలని వ్యంగ్యంగా అన్నారు. ఈ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం పదేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంగళవారం వరంగల్ వేదికగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభలో బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో కారు పార్టీ శ్రేణుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అలాంటి వేళ.. ఆ పార్టీ అగ్రనేతలు వరుసగా స్పందిస్తున్నారు. బుధవారం నిజామాబాద్ లో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఏ జీవన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలని హితవు పలికారు. వరంగల్ సభలో సీఎం రేవంత్.. రైతుల విషయంలో మాట్లాడినవన్నీ పచ్చి అబద్ధాలు అని ఆయన పేర్కొన్నారు. 2లో

గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన


## హైకోర్టు

26వ తేదీకి కోర్టు వాయిదా

**హైదరాబాద్,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది.

వివరాలు 2లో



## వ్యవసాయాభివృద్ధికి చేయూత

మంత్రి పొంగులేటి వెల్లడి

**ఖమ్మం,నవంబర్20తెలుగు వెలుగు:**

వ్యవసాయం బాగుంటేనే అన్ని బాగుంటాయని, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఇంకా బాగుంటుందని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ మొదలు ఉచిత కరెంట్ ధాన్యం సేకరణ వంటి విషయాల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ధాన్యం సేకరణ, సంచులు, సకాలంలో చెల్లింపులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతుల నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, అప్పటి వరకూ కేంద్రాలు ఉంటాయని స్పష్టం చేశారు.తెలంగాణలో పంటలు అద్భుతంగా పండుతున్నాయని అన్నారు. వివరాలు 2లో



తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## ధాన్యం సేకరణలో ఏటా దగా !

ఏటా ధాన్యం అమ్మకాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. మద్దతు ధరలను మిల్లర్లు మింగేస్తున్నారు. దళారులు దగా చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. దీంతో అన్నదాతలు అష్టకష్టాలు పడి పండించిన పంటలను అమ్ముకోవడంలో నానా కష్టాలు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రావడం లేదు. ఏ ప్రభుత్వం వచ్చినా హడావిడి చేస్తోందే తప్ప రైతులకు అండగా నిలబడి ధాన్యం కొనేలా చేయలేకపోతోంది. కేంద్రం ఏనాడు కూడా సక్రమంగా ధాన్యం కొనేగోళ్లకు సంబంధించిన విషయాన్ని పట్టించుకోవడం లేదు. ఇకపోతే అన్నదాతల అవసరాలు, అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకొని దళారులు అందినకాడికి దండుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. పంటల సాగు విస్తీర్ణం, దిగుబడి అంచనా అధికారులకు ముందే తెలిసినా.. ముందుచూపు లేకపోవడంతో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. పంట వేసిన తర్వాత సుమారు 3, 4 నెలల పాటు సమయం ఉంటుంది. కాని ఏటా పంట కొనుగోళ్లలో జాప్యం జరుగుతూనే ఉంది. ముందుచూపుతో పంట చేతికొచ్చే సమయానికే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోయే అవకాశం ఉండదు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం మద్దతు ధరను ప్రకటించినా.. ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతులు అంటున్నారు. దీనిని పాలకులు చోద్యంగా చూస్తున్నారు. పాలకులు తమ రాజకీయ విన్యాసాలకు ప్రజలను ఎలా మోసం చేస్తారో స్పష్టంగా కనిపిస్తోంది.తెలంగాణలో జిల్లాకో ఇద్దరు ముగ్గురు మంత్రులు ఉన్నా ఇదే దుస్థితి నెలకొంది. ఎపిలోనూ ధాన్యం మద్దతు ధరల కోసం రైతులు అగచాట్లు పడుతున్నారు. తేమ ఉందనో తాలు ఉందనో ఇబ్బందులు పెడుతున్నారు. దడవాయి లాంటి పద్దతి ఇక మరింత కృంగదీస్తోంది.ఇలా ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎప్పుడూ అన్యాయమే జరుగు తోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పంటలు చేతికి వచ్చినా సజావుగా కొనుగోళ్లు జరుగుతాయన్న భరోసా లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం కొనుగోళ్లు జరపాలని అప్పుడే అక్కడక్కడా ఆందోళనలు చేస్తున్నారు. మార్కెట్ కమిటీలు సక్రమంగా వ్యవహరిస్తే ఇలాంటి పరిస్థితి రాదు. కానీ ధాన్యం కొనుగోళ్లపై మాటలే తప్ప స్పష్టత ఇవ్వడం లేదు. పైకి మాత్రం ఆదేశాలు వచ్చాయని హడావిడి చేస్తున్నారు. రాజకీయపార్టీల బలాబలాల ప్రదర్శనగా రైతుల సమస్యలు ఉన్నాయి. వారికి అండగా ఉంటామన్న మాటలే తప్ప చేతల్లో కానరావడం లేదు. ఇప్పుడు ధాన్యం సేకరణ విషయంలో రైతులకు మద్దతుగా బిఆర్ఎస్ ఆందోళనలకు దిగింది. అయినా మార్పు లేదు. గతంలో జాతీయ ధాన్యం సేకరణ విధానం కోసం రైతులు చేసిన పోరాటం కేంద్రంపై రాజకీయ పోరాటంగానే బిజెపి భావించింది. అయినా ధాన్యం సేకరణలో ఓ జాతీయ విధానం అన్నది నేటికీ రూపుదాల్చలేదు. కనీసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో అయినా ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానాలు అవలంబించేలా చర్యలకు డిమాండ్ చేయాలి. ఒక్క ధాన్యం కొనుగేళ్లే కాదు.. అనేకానేక విషయాల్లో కేంద్రాన్ని నిలదీయాల్సిందే. దేశంలో ప్రధాని మోడీ విధానాల కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. బతకడానికే కష్టపడుతున్నారు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా ప్రజలకు ఆహారభద్రత దక్కడంలేదు. దేశంలో నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరగుతున్నాయి. ఇటీవల బియ్యం ధరలు మళ్లీ పెరిగాయి. సన్నబియ్యం ధరలు ఏకంగా 68కి చేరువయ్యాయి. పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలతో మొత్తంగా అన్ని సరకుల ధరలు పెరిగి సామాన్యులు నానాయాతనలు పడుతున్నారు.నిజానికి వ్యవసాయంపై జాతీయ విధానం రావాల్సిందే. ధాన్యం కొనుగోళ్లలో పారదర్శక విధానం రావాలి. వ్యాయసాయ దిగుమతలను తగ్గించుకుని..ఎగుమతులను పెంచుకోవాలి. వంటనూనెలను దిగుమతిని ఆపేయాలి. దేశీయంగా నూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహం ఇవ్వాల్సిందే. ఇవన్నీ చర్చించడానికి కేంద్రం పై అన్ని రాష్ట్రాలు కలసి ఒత్తిడి తేవాలి. జాతీయ పంటల విధానం కోసం పోరాడాలి. అన్ని రాష్ట్రాల్లో ఏకాభిప్రాయం రావాలి. కానీ అలా జగరడం లేదు. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారు చూసుకుంటు న్నారే తప్ప ప్రజలను పట్టించు కోవడం లేదు. పంజాబ్‌లో ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరహాలోనే దేశమంతటా ఒకే విధానాన్ని అమలు చేస్తున్నామని కేంద్రం తెలిపింది. అయితే ఇందులో ఎవరిది తప్పు..ఎవరిది కరెక్ట్ అన్నది తేల్చాలి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ నేటిదాకా ఒకే విధానం అమల్లో ఉండడం వల్ల ధాన్యం సేకరణలో మార్పులు చోటు చేసుకోవడం లేదు. రాష్ట్రాలుతమ అవసరాలకు వినియోగించుకోగా మిగిలిన బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఎఫ్‌సీఐకి అప్పగిస్తున్నాయని కేంద్ర అధికారులు చెబుతున్నారు. జాతీయవిధానం కావాలంటే అందుకు ప్రత్యామ్నాయంగా ఆయా రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలి. వరి కొనుగోళ్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విమర్శల పర్వం ఇకముందు తగదు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన వైఖరి తీసుకొని.. రైతులకు భరోసా కల్పించాలి. అనేకచోట్ల మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేస్తున్నారు. పలు జిల్లాల్లో భారీగా ఆరుతడి పంటలను ఎక్కువగా సాగు చేశారు. ఇందులో ప్రధానంగా జొన్న, మొక్క జొన్న, శనగ, పత్తి తదితర పంటలు సాగయ్యాయి. ఈసారి వాతావరణ పరిస్థితులు అనుకూలించడం, సరిపడా నీటితడులు అందడంతో దిగుబడులు ఆశాజనకంగానే కనిపిస్తు న్నాయి. ప్రతీసారి కొనుగోళ్ల పక్రియ ఆలస్యం కావడంతో సగంపంట దళారుల పాలవుతూనే ఉంది. ఈసారి కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. సగం పంట అమ్మిన తర్వాత ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే ప్రయోజనం ఉండదు. . ఇప్పటికే పంట నూర్పిడి చేసిన రైతులు.. బయట మార్కెట్‌లో దళారులను ఆశ్రయించి దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. దళారులు ఇంటికే వచ్చి రైతులను మభ్యపెడుతూ తక్కువ ధరకే పంటను కొనుగోలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చివరి నిముషంలో కొనుగోళ్లు చేపట్టడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇకనైనా సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ధాన్యం సేకరణపై స్పష్టమైన విధానం అవలంబించి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

## పదేళ్లలో చేయలేని పనులు చేస్తుంటే నొప్పెందుకు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణను దోచుకున్న కేసీఆర్‌ను గద్దె దించాలని సిరిసిల్ల పాదయాత్రలో నిర్ణయించుకున్నానని తెలిపారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా వేములవాడ గుడిచెరువులో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం రేవంత్ మాట్లాడారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేళ్లు తీసుకున్నారు. 25 రోజుల్లో 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్ల రుణమాఫీ చేశాం అని వివరించారు. మిడ్‌మానేరు నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో వాయిదా పడుతూ వస్తున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 30న మరోసారి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇక్కడికి వచ్చి ప్రాజెక్టులపై సమిక్షిస్తారని సీఎం చెప్పారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్. పరిపాలన ఎలా ఉంటుందో దేశానికి చూపిన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అన్నారు. తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ ఇక్కడి నుంచే ప్రకటన చేశారు. తెలంగాణ బిల్లును ఆమోదింపజేయడంలో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత దూరమైనా వెళ్తుంది. పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. బండి సంజయ్‌ను రెండుసార్లు పార్లమెంట్‌కు పంపిస్తే కేంద్ర మంత్రి అయ్యారు కానీ, కరీంనగర్ జిల్లాకు కేంద్రం నుంచి చిల్లిగవ్వ అయినా తెచ్చారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం ఎప్పుడైనా పార్లమెంట్‌లో మాట్లాడారా?అంతకు ముందు 3 సార్లు భారాస ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దేశంలోని ఏ రాష్ట్రం కూడా అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే 50వేల ఉద్యోగాలు ఇవ్వలేదు. 50వేల ఉద్యోగాలకు ఒక్కటి తగ్గినా ఎల్బీ స్టేడియం వేదికగా క్షమాపణ చెబుతానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే భారాస నేతలు తట్టుకోలేక పోతున్నారు. ఈ ఏడాది తెలంగాణలో కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారు.. అది మా గొప్పతనం కాదా? రూ.1.83 లక్షల కోట్లు ప్రజాధనాన్ని ప్రాజెక్టుల కోసం కేసీఆర్ ఖర్చు పెట్టారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. భూసేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నారు. భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి.. అన్ని లెక్కలు తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళ్తున్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్ అని హెచ్చరించారు. కేటీఆర్ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెడతారు. నా నియోజకవర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించలేదు. సేకరిస్తానన్నది 4 గ్రామాల్లో 1100 ఎకరాలు మాత్రమేనని అన్నారు. పరిశ్రమలు వస్తే మా పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నాం. భూసేకరణకు అధికారులు వస్తే దాడి చేస్తారా? భూ సేకరణ చేయడం కేసీఆర్‌కు ఇష్టం లేదా? పరిశ్రమలు తెచ్చి మన పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకూడదా? భారాస అధికారంలో ఉన్నప్పుడు భూములు సేకరించలేదా? అభివృద్ధి జరగాలంటే భూ సేకరణ జరగాల్సిందే. అభివృద్ధి కోసం ఎవరో ఒకరు భూమి కోల్పోవాల్సిందే. భూమి కోల్పోతున్న వారికి మూడు రెట్లు పరిహారం ఇవ్వాలని నిర్ణయించాం. చివరిగా చంద్రశేఖర్‌రావుకి ఒకటే చెబుతున్నా.. అసెంబ్లీకి రా.. సామి. 80వేల పుస్తకాలు ఏం చదివినవో మాట్లాడుదాం. ఒక్కసారి రా.. సామి.. వస్తే రోజంతా చర్చ చేద్దాం. అన్ని లెక్కలు తేలుద్దాం అని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధార్ బాబు, పొన్నం ప్రభాకర్,పొంగులేటి, కొండా సురేఖ, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు

మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో మధ్య ద్వైపాక్షిక సమావేశం జరిగింది. దీనికి ముందు విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తనను తాను రాష్ట్రపతి ప్రబోవోకు పరిచయం చేసుకున్నారు. అయితే దీని తర్వాత అధ్యక్షుడు ప్రబోవో ఇచ్చిన సమాధానం భారత విదేశాంగ మంత్రి అంతర్జాతీయ గుర్తింపును బహిర్గతం చేసింది. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రెసిడెంట్ ప్రబోవో సుబియాంటోకి తనను తాను పరిచయం చేసుకున్నప్పుడు, ప్రెసిడెంట్ ప్రబోవో ఇలా బదులిచ్చారు, "మీరు నాకు తెలుసు, మీరు ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రసిద్ధి చెందారు." దీనిపై ఎస్.జైశంకర్ రాష్ట్రపతికి తల వంచుకుని సంతోషంగా పలకరించారు. జైశంకర్ అనుభవజ్ఞుడైన దౌత్యవేత్త మాత్రమే కాదు, భారతదేశ విదేశాంగ మంత్రిగా ఉన్న సమయంలో భారతదేశం ప్రపంచ పాత్రను బలోపేతం చేయడంలో గణనీయమైన కృషి చేశారు.ఇదిలావుంటే, ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంటోతో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఇందులో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. బ్రెజిల్‌లో జరుగుతున్న జి20 సదస్సు సందర్భంగా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలవడం ఆనందంగా ఉందని ప్రధాని మోదీ రాశారు. భారత్-ఇండోనేషియా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ సంవత్సరం కూడా ప్రత్యేకమైనదన్నారు. వాణిజ్యం, భద్రత, ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్స్ సహా ఇతర రంగాలలో రెండు దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచడం ఇద్దరు నేతలు చర్చలు జరిపారు.

## గ్రూప్-1 నోటిఫికేషన్‌పై పిటిషన్‌ను విచారించిన హైకోరు

మొదటిపేజీ తరువాయి

కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

## వ్యవసాయాభివృద్ధికి చేయూత

మొదటిపేజీ తరువాయి

ఎక్కడికక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, అవసరమైతే సంచులను తెప్పిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాజీలేదని గుర్తుచేశారు. అన్నదాతల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు రైతులందరూ అండగా ఉండాలని కోరారు. ఇకపోతే మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం రొయ్య పిల్లలు, చేప పిల్లల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసిన విత్తనాలతో మత్స్యకారులు లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ రొయ్య పిల్లలు, చేప పిల్లలను పెంచుకొని వాటి వేట ఆధారంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఇదిలావుంటే ఉమ్మడి జిల్లాలో ఈసారి విస్తారంగా పత్తి సాగైంది. ఇప్పుడిప్పుడే పంట చేతికి వస్తున్నది. నాలుగేళ్ల నుంచి రైతులు పత్తి సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ వస్తున్నారు. గిట్టుబాటు ధరలు ఏటా పెరుగుతుండడంతో రైతులు ఈ పంటపై ఆసక్తి కనబరస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవడం, భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో సాగుకు ఢోకా లేకుండాపోయింది. పత్తి సాగుకు తక్కువ పెట్టుబడులు అవుతుండడంతో రైతులూ ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేపడుతున్నారు. పత్తి తీత పనులు ప్రారంభం కావడంతో కూలీలకే కాదు ఆటోలు, ట్రాలీ యజమానులకూ గిరాకీ పెరిగింది. కూలీలు తీసిన పత్తిని రైతులు మార్కెట్లకు తరలిస్తున్నారు. ఆరు నెలల పాటు ఆటో, ట్రాలీ యజమానులకు డిమాండ్ ఉంటుంది. సబ్‌యార్డులు ఉన్న దూరాన్ని బట్టి ట్రాలీ యజమానులు చార్జీలు వసూలు చేస్తున్నారు. కూలీలకు ఉపాధి లభిస్తున్నది. గతేడాది కంటే ఈ సారి ధరలు తక్కువగా ఉన్నాయి. సుజాతనగర్, జూలూరుపాడు మార్కెట్లకు భారీగా పత్తి బస్తాలు తరలివస్తున్నాయి. క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మిల్లుల్లో యాజమాన్యాలు పత్తి ఆరబెట్టుకునేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేశారు. రైతుల కోసం తాగునీటి వసతి కల్పించారు. మద్దతు ధరకు మించి ట్రేడర్స్ ధరలు పెంచుతుండ దంతో రైతులు సబ్‌మార్కెట్లలో పంటను విక్రయిస్తున్నారు. నాలుగు చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులు బయట మార్కెట్‌కే మొగ్గు చూపుతున్నారు.రైతులు కూలీలకు కిలోల చొప్పున లెక్కగట్టి కూలి చెల్లిస్తున్నారు. ఒక్కో కూలీ రోజుకు రూ.500 నుంచి రూ.700 వరకు సంపాదిస్తున్నారు. సబ్‌యార్డుల్లో పత్తి లోడింగ్ చేసే కూలీలు రోజుకు రూ.వెయ్యి వరకు కూలి పొందుతున్నారు. ఒక్కో సబ్‌యార్డులో వందలాది మంది పనిచేస్తున్నారు.

## కేసీఆర్, కేటీఆర్‌లను టచ్ చేస్తే తెలంగాణ రాష్టం అగ్గి

మొదటిపేజీ తరువాయి

కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయటం ఎవరికి సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. మరో మూడు నెలల్లో కాంగ్రెస్ నేతలు బయట తిరగ లేరన్నారు. తెలంగాణను ఆంధ్రలో కలిపేందుకు సీఎం రేవంత్ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలికిన పోలీసుల జాతకాలు పింక్ డైరీలో నోట్ చేస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం వారి సంగతి చూస్తామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

## కాంగ్రెస్ నేత చిదంబరానికి హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ దాఖలు చేసిన ఎయిర్ సెల్ మ్యాక్సిస్ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేత పీ.చిదంబరానికి ఢిల్లీలో హైకోర్టు ఊరటనిచ్చింది. ట్రయల్ కోర్టు విచారణపై ఢిల్లీ హైకోర్టు బుధవారం స్టే విధించింది. కాంగ్రెస్ నేత పిటిషన్‌పై ఈడీకి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ కేసులో చిదంబరం, ఆయన తనయుడు కార్తీ చిదంబరంపై ట్రయల్ కోర్టులో ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకొని నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను జనవరి 22కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ మనోజ్ కుమార్ ఓహ్రి పేర్కొన్నారు. ఈ కేసులో వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు. చిదంబరం తరపున సీనియర్ న్యాయవాది ఎన్ హరిహరన్, అర్షదీప్ సింగ్ ఖురానా, అక్షత్ గుప్తా వాదనలు వినిపించారు. మాజీ కేంద్రమంత్రిపై ప్రాసిక్యూషన్‌కు ఎలాంటి అనుమతి లేకపోవడంతో ప్రత్యేక న్యాయమూర్తి మనీలాండరింగ్‌కు సంబంధించిన ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకున్నారని.. ఆయనపై వచ్చిన ఆరోపణలు అధికారిక విధులతో సంబంధం లేదని.. ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు అనుమతి అవసరం లేదని ఈడీ న్యాయవాది అభ్యంతరాలు లేవనెత్తారు. ఈ క్రమంలో మధ్యంతర ఉపశమనం కల్పించాలని.. ట్రయల్ కోర్టులో కొనసాగుతున్న విచారణపై స్టే విధించాలని చిదంబరం కోరారు. ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ కేసులో చిదంబరం, కార్తీలపై సీబీఐ, ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌లపై ట్రయల్ కోర్టు నవంబర్ 27, 2021న విచారణ చేపట్టి, సమన్లు జారీ చేసింది. సీఆర్‌పీసీ సెక్షన్ 197 (1) ప్రకారం ప్రాసిక్యూషన్ కోసం అనుమతి పొందడం తప్పనిసరని.. ఈడీ ఇప్పటి వరకు ప్రాసిక్యూషన్‌కు అనుమతి తీసుకోలేదని చిదంబరం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ప్రస్తుతం, అభియోగాల పరిశీలన కోసం ట్రయల్ కోర్టు ఎదుట ప్రొసీడింగ్స్ ఫిక్స్ అయ్యాయని లాయర్ తెలిపారు. 2006లో చిదంబరం కేంద్ర ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో ఎయిర్‌సెల్-మ్యాక్సిస్ ఒప్పందానికి అనుమతి లభించింది. ఆర్థిక మంత్రిగా చిదంబరం ఈ ఒప్పందాన్ని ఆమోదించేందుకు తనశక్తికి మించి ప్రయత్నించారని.. దాంతో కొందరికి లబ్ధి చేకూరిందనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై సీబీఐ కేసు నమోదు చేయగా.. మనీలాండరింగ్ నేపథ్యంలో ఈడీ సైతం రంగంలోకి దిగింది.

## కేబీఆర్ పార్కు వద్ద వాకింగ్ చేస్తున్నప్పుడు ఎందుకు అరెస్టు చేశారు..?

మొదటిపేజీ తరువాయి

నరేందర్‌రెడ్డి పాత్రపై నమోదు చేసిన వాంగ్మూలాలు ఇవ్వాలని పీపీని హైకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా అరెస్టు తీరును తప్పుపట్టింది. కేబీఆర్ పార్క్ వద్ద వాకింగ్‌కు వెళ్లినప్పుడు ఎందుకు అరెస్టు చేశారు? మాజీ ఎమ్మెల్యేను ఓ ఉగ్రవాది మాదిరిగా ఎందుకు అరెస్టు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించింది. నరేందర్‌రెడ్డి ఏమైనా పరారీలో ఉన్నారా? అని పీపీపై ప్రశ్నల వర్షం కురిపించింది. దాడికి గురైన అధికారుల గాయాలపై సరిగ్గా నివేదించలేదని.. తీవ్ర గాయాలపై రిపోర్టు ఇచ్చి.. చిన్న గాయాలైనట్లుగా రాశారని పేర్కొంది. నరేందర్‌రెడ్డి అరెస్టు విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలు పాటించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ప్రజలను రెచ్చగొట్టేలా నరేందర్‌రెడ్డి మాట్లాడారని పీపీ ధర్మాసనానికి తెలిపారు. ఈ దశలో పిటిషన్‌ను అనుమతిస్తే దర్యాప్తుపై ప్రభావంపై ప్రభావం చూపుతుందని.. రిమాండ్ ఆర్డర్‌ను క్వాష్ చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేయాలని పీపీ కోర్టును కోరారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో మొదట ఫార్మా సిటీ పెట్టాలని భావించిన ప్రభుత్వం ఆ తర్వాత.. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయణ సేకరణ చేపట్టారు. ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన కలెక్టర్‌పై దాడికి పాల్పడ్డారంటూ పలువురు రైతులతో పాటు బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో పట్నం నరేందర్‌రెడ్డి ప్రమేయం ఉందంటూ ఆయనను పోలీసులు హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు.

## అడ్డదారుల్లో సిఎం అయిన రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి

పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్దాల నోటికి మొక్కాలి. అబద్దాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# రాజేందర్ అన్న బాగున్నావా..
# ఆత్మీయంగా పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

**వేములవాడలో హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన వెలిచాల రాజేందర్రావు తో ఆత్మీయంగా ముఖ్యమంత్రి సంభాషణ..**

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 20)**

వెలిచాల రాజేందర్ అన్న ఎలా ఉన్నావు.. బాగున్నావా.. అన్న అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేములవాడలో హెలిప్యాడ్ వద్ద వెలిచాల రాజేందర్ రావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేందర్ అన్న. ఎలా ఉన్నావు.. బాగున్నావా.. అని ప్రత్యేకంగా పలకరించారు. రేవంతన్న బాగున్నా అని రాజేందర్ రావు సమాధానం ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు తీసుకొని ఆత్మీయంగా పలకరించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎంతో పోరాట పటిమ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోని గొప్ప నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్న నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. వేములవాడలో 1000 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకం .. సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గరోజు ఈ రోజు.. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు.ప్రజా పాలన విజయోత్సవసభకు హాజరు వేములవాడలో బుధవారం 1000 కోట్ల రూపాయలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి పర్యటనతో వేములవాడ ప్రాంతం పులకరించిపోయిందని, ఈరోజు సువర్ణ అక్షరాలతో లెక్కించదగ్గ రోజు అని తెలిపారు. బుధవారం వేములవాడ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు వెలిచాల రాజేందర్ రావు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాజన్న ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించిన ప్రత్యేక పూజల్లోనూ రాజేందర్ రావ్ పాల్గొన్నారు. అనంతరం రాజన్న గుడి చెరువు వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ సభకు హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి ఈ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



76 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి పనులతో పాటు రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం హర్షణీయమని పేర్కొన్నారు. దశాబ్దాల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని, ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న యార్న్ డిపోను ముఖ్యమంత్రి ప్రారంభించి వారి చిరకాల వాంఛను నెరవేర్చారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోని మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తున్నదని చెప్పారు. 4696 ఇండ్లను నిర్వాసితులకు మంజూరు చేయడం, వేములవాడలో యార్న్ డిపో కోసం 50 కోట్లు కేటాయించిందన్నారు. సిరిసిల్లలో చేపట్టనున్న 166 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హాస్టల్ భవనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, తన విజ్ఞప్తి మేరకు రాజన్న సిరిసిల్ల వేములవాడలో అనేక అభివృద్ధి పనులు చేపట్టేందుకు వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు రాజేందర్ రావు అభినందనలు తెలిపారు. వేములవాడ ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పేరుపేరునా రాజేందర్ రావు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా పాలన సంబరాలు కాదు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

**జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్**

**తెలుగు వెలుగు ప్రతినిధి టేక్మాల్ మండల్ నవంబర్ 19**

కాంగ్రెస్ ప్రజా పాలన దినోత్సవాల సంబరాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకుంటుంది కానీ ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను ముందు నెరవేర్చాలని మెదక్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ ఈసందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేక్మాల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్నప్పటికీ ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుకోవడమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను దాటవేస్తుందని అన్నారు, రైతులకు రుణమాఫీ, రైతుబంధు, నిరుపేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటనలతోనే పబ్బం గడుపుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టి నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజల ఆశలు నిరాశ చేయవద్దని అన్నారు. రైతులకు రైతు భరోసా పూర్తి రుణమాఫీ ఇవ్వకుండా ఎగనామం పెట్టాలని ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఈ సీజన్లో కొన్ని గ్రామాలలో కేవలం ముహూర్తాలు మాత్రమే చేసి వందుతూకం వేయకుండా కాలేయ పని చేయడం వల్ల రైతులు దలాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాక వీఆర్ఎస్ నాయకులు అయిన కేసీఆర్ హరీష్ రావు కేటీఆర్ లను విమర్శిస్తూ కాలయాపన చేయడం తప్ప ప్రజలకు మీరు ఈ పది నెలల్లో చేసింది ఏముందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచిన రైతులకు పూర్తి రుణమాఫీ చేయలేదు రైతు భరోసా ఇవ్వలేదు పెన్షన్లు 4000 రాలేదు కల్యాణ లక్ష్మి హుస్సే లేదు మా లక్ష్మి కింద మహిళలకు 2500 ఇవ్వలేదు ఇలా చెబుతూ పోతే మీ ఆరుగారంటీలు గాలికి పోయిన తప్ప చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను హామీల అమలులో కాలయాపన చేయొద్దని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీల అమలుపై బీఆర్ ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడడానికి టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ



మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరిష్ రావు,అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నాయకత్వంలో ఏప్పుడు ప్రజల పక్షాన నిరుద్యోగ యువత పక్షాన పోరాటాలకు సిద్ధంగా టిఆర్ఎస్ పార్టీ పార్టీ శ్రేణులు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నామని భాస్కర్ తెలిపారు.

# ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

**వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఆట పోటీల్లో సెయింట్ జూడ్స్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 తెలుగు వెలుగు:**

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు. ముగింపు వారోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి. జిల్లా లో గ్రంథాలయాలను ఉపయోగించుకొని విజ్ఞాన వంతులు కావాలని తెలంగాణా రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారము గ్రంథాలయ చైర్మెన్ అధ్వర్యంలో పట్టణం లోని అంబేద్కర్ భవనము నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల జిల్లా స్థాయి ముగింపు కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని 17 గ్రంథాలయాలలో 3 లక్షల పదివేల పుస్తకాలు ఉన్నాయని, పుస్తక పఠనం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని, గ్రంథాలయ పుస్తకాలు చదవడం వలన కొత్త విషయాలు తెలుస్తాయని, ఉన్నత స్తానానికి చేరుకోవడానికి తోడ్పడతాయని అన్నారు. వికారాబాద్ జిల్లా గ్రంథాలయంలో అధ్యయనం చేసిన ఎంతోమంది మేధావులుగా పెద్ద ఉద్యోగస్తులుగా ఎదిగారన్నారు.వికారాబాద్ జిల్లా గ్రంథాలయం ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాలో కుడా పేరు ప్రఖ్యాతులు కలిగి ఉన్నదని అన్నారు. ఉపాధ్యాయులు గ్రంథాలయాలను విద్యార్థులు సందర్శించడం, పుస్తక పఠనం పైన అవగాహన కల్పించి వారు అలవాటు పడేలా చూడాలన్నారు.జిల్లాలో ప్రతి మండలంలో గ్రంథాలయం ఏర్పాటు చేసుకునే అవసరమున్నదని, జిల్లాలోని అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి నిధులను సమకూరుస్తామని, మండలాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు తెలంగాణా రాష్ట్ర శాసన సభ్యులతో కలిసి మావంతు కృషి చేస్తామన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ జూడ్స్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎన్నో బహుమతులను గెలుపొందారు. బహుమతులు గెలుపొందిన విద్యార్థుల్లో పదవ తరగతి చదువుతున్న శివ చరణ్ బాలురకు నిర్వహించిన మెహేంది పోటీలో మొదటి బహుమతి అందుకున్నారు. టాబస్సుమ్ ఫాతిమా పదవ తరగతి విద్యార్థిని ఎలక్ట్రిషన్లో మొదటి బహుమతి సాధించారు. ముద్దసిర్ ఫాతిమా వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి సాధించారు. ఆఫీఫా మహీన్






బాలికలకు నిర్వహించిన మెహేంది పోటీలో మొదటి బహుమతి సాధించారు. షారోన్ సుచిత్ర పాటల పోటీలో మొదటి బహుమతి సాధించారు. అలాగే నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెడల్స్ ప్రధానం చేసారు. బుధవారం నాడు సెయింట్ జూడ్స్ హై స్కూల్ పాఠశాలలో అభినందన సభ నిర్వహించి ఆట పోటీలో విజేతలుగా గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అభినందించారు.గ్రంథాలయం ముగింపు వారోత్సవ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజేష్ రెడ్డి. లైబ్రరి సెక్రటరీ సురేష్ బాబు , సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గ్రూప్ 4 లో ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగుప్రతినిధి, నవంబర్ : 20**

ఆసిఫాబాద్ : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గ్రూప్ 4 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన. గ్రూప్ -4 ద్వారా రెవెన్యూ శాఖలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించినట్లు ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ భవన సమావేశా మందిరంలో 2022 లో నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షకు సంబంధించి ఇటీవల విడుదలైన ఫలితాలలో 39 మంది అభ్యర్థులు రెవెన్యూ శాఖలో ఎంపికైనందున వారి ధ్రువపత్రాల పరిశీలన త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.



# సూపర్ స్పెషాలిటీ మాతా శిశు ఆసుపత్రి శంకుస్థాపన సందర్భంగా ప్రటిష్ట బందోబస్తు ఏర్పాటు

## పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 20**

కమిషనరేట్ హెలిప్యాడ్, శంకుస్థాపన, మీటింగ్ ప్రాంతాల పరిశీలన సూపర్ స్పెషాలిటీ మాతా శిశు ఆసుపత్రి శంకుస్థాపన సందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క , ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంచిర్యాల పట్టణ కేంద్రం లో జరుగు కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి , మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్., తో కలిసి భద్రత ఏర్పాట్లు , బందోబస్తు ఏర్పాట్లను శంకుస్థాపన చేసే స్థలం, సభ వేదికను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సభ ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి మంత్రులు పర్యటించే ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు చేపడుతునట్లు తెలిపారు. కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యానారాయణ, ఎస్ఐ లు పాల్గొన్నారు.



## హుజురాబాద్ హనుమాన్ దేవస్థానం కమిటీ చైర్మన్ గా
# కోలిపాక శంకర్ నియామకం..

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 20)**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ హనుమాన్ దేవస్థానం కమిటీ చైర్మన్ గా కోలిపాక శంకర్ ను నియామకం చేస్తూ ఎండోమెంట్ బోర్డు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు....డైరెక్టర్లుగా పురోహితుడు అవధానులు భాస్కర్ శర్మ, ప్రతాప నాగరాజు, గాలీబు రాజేందర్,బల్లు పున్నం చందర్,భూసారపు శంకర్,ఎర్ర మధులత, లను నియామకం చేశారు.సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్ పార్టీ లో ఉండి, మాజీ ఎంపీ సింగాపురం రాజేశ్వర్ రావు కు శిష్యునిగా ఉండి,పార్టీ కష్టకాలంలో పార్టీ నీ వీడి పోకుండా పట్టుకుని ఉన్న కార్యకర్తలకు ఇప్పుడు తగిన గుర్తింపు లభిస్తుందని శంకర్ నియామకం పట్ల నిరూపితం అయిందని పలువురు కార్యకర్తలు అభిప్రాయ పడ్డారు.ఈ కమిటీ శాశ్వత కమిటీ గా నియామకం చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. శంకర్ నియామకానికి సహకరించిన ప్రణవ్ బాబు కు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.



# సీఎంకు స్వాగతం పలికిన కవ్వంపల్లి

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 20 )**

వేములవాడ పర్యటనకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి హెలిప్యాడ్ వద్ద కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తోపాటు ముఖ్య నాయకులతో కలిసి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సీఎం కు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.



# ధాన్యాన్ని కొర్రీలు లేకుండా మద్దతు ధరకు కొనాలి

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 20**

ధాన్యాన్ని కొర్రీలు లేకుండా మద్దతు ధరకు కొనాలని,హమాలీ ఖర్చులన్నీ రైతుపై వేయకుండా, కొనుగోలు దారులే భరించాలని, కొనుగోలు చేసిన వెంటనే డబ్బులు రైతు ఖాతాలో వేయాలనీ డిమాండ్ చేస్తూ,%శూఖ్రాఖూ% ఆధ్వర్యంలో వైరా మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలిస్తున్న ప్రతినిధి బృందం.సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య,జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరరావు,సహాయ కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు, పాశం అప్పారావు, టీ యు సి ఐ జిల్లా నాయకులు సి వై పుల్లయ్య,ఎలదండి బాబుపాల్గొన్నారు. ఖమ్మం జిల్లా, తెలంగాణ



# రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యం..

## నిలదీసిన ఆనంద్ కృష్ణారెడ్డి

**(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

బొల్లారం ప్రధాన రహదారి హనుమాన్ టెంపుల్ దగ్గర రోడ్డు తవ్వి సుమారు 20 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. ఇప్పటికి బొల్లారం కమీషనర్ తన దృష్టిలో లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఆ రోడ్డు బొల్లారం ప్రధాన రహదారి అలాంటి రోడ్డు తవ్వి వదిలేసారు. ఈదారి మీదుగా కొన్ని వేల మంది ప్రయాణాలు సాగిస్తారు అని తెలిసి కూడా రోడ్డు నిర్మాణం గురించి బొల్లారం మున్సిపల్ కమిషనర్ మంగతాయారు గారిని ఫోన్ లో సంప్రదించగా ఆమె ఆ రోడ్డు నిర్మాణం గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆనంద్ కృష్ణారెడ్డి ఆరోపించారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనులు గురించి కమీషనర్ కు సరైన అవగాహన లేకపోవడం నిజంగా దురదృష్టకరం. అధికారులు మొద్దు నిద్ర పోతున్నారు అని అనడానికి సాక్ష్యం గా ఈ రోడ్డు నిర్మాణం సజీవ సాక్ష్యం. ఇప్పటికైనా కమీషనర్, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తక్షణమే రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని, లేని పక్షంలో అధికారుల నిర్లక్ష్య తీరుపై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బొల్లారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి హెచ్చరించారు.




# ఆడపడుచు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

## తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలం పిలుట్ల గ్రామానికి చెందిన ఇరాన్ రాజు నూతన దంపతులకు పుస్తె మెట్టెలు బహూకరించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తాలిపిలుట్ల గ్రామానికి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మరింత సేవ చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ ఉప అధ్యక్షుడు పిల్లి శివకుమార్, బబ్బూరి వెంకటేష్, ముంద్రాతి బుచ్చి బాలేష్, బొంమిడాల మురళి, దొడ్లే అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశ ఆహ్వాన పత్రికను పులిమామిడి రాజుకు అందించిన

## బోయిని రమేష్ దంపతులు

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

ఝరాసంఘం మండలం, జొన్నాడ గ్రామంలో శ్రీమతి. శ్రీ. లక్ష్మి రవి ముదిరాజ్ దంపతులు నిర్మించిన నూతన గృహప్రవేశ ఆహ్వాన పత్రికను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును తన నివాసంలో కలిసి వారికి ఈ రోజు అందజేశారు. అదేవిధంగా మా చిరంజీవులు జగదీశ్వర్ మరియు జగదాంబలకు నూతన వస్త్రాలంకరణ మహోత్సవం ( పుట్టు పంచెలు కార్యక్రమం జరుపబడునని ఇట్టి కార్యక్రమానికి పులిమామిడి రాజును ముఖ్య అతిథిగా ఆహ్వానించి, మా చిన్నారులను ఆశీర్వదించగలరని పులిమామిడి రాజును కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండాపురం నర్సింలు, రాములు, జనార్ధన్, నరసింహా, ప్రశాంత్ మొదలగు వారు పాల్గొన్నారు.



# పేలుళ్ల పై హైకోర్టు విచారణ చేపట్టాలి... ప్రొఫెసర్లు న్యాయవాదులు.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 20)**

కరీంనగర్ నగరం వావిలాలపల్లి గుండ్ల హనుమాన్ ఆలయం పక్కన జరిగిన పేలుళ్లపై తదనంతరం జరిగిన పరిణామాలు అన్నింటిపై రమాదేవి కుటుంబ సభ్యులపై జరుగుతున్న దాడులు వేధింపులు వారి ఇంటి పై అక్రమణలు, అక్రమ నిర్మాణాలు హద్దుల చెరిపివేత ఎస్టి ఎస్సి అట్రాసిటీ కేసు పెడతామంటూ వేధింపులు, పోలీసు వేధింపులు ఆగస్టు 9న వారి ఇంటి పై ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, మహిళలు, పోలీసులు వారి అనుచరులు మూకుమ్మడిగా రమాదేవి ఇంటిపై దాడి చేసి గాయపరిచి చంపుతామంటూ బహిరంగంగా హెచ్చరించి ఇంటి ఆవరణంలో వస్తువులను ధ్వంసం చేసి విలువైన వస్తువులను పత్రాలను తీసుకెళ్లి ఇంటి ఆవరణంలో ఉన్న చెట్లను కొట్టేసి నానా విధాలుగా బీభత్సాం సృష్టించి మారణయుధాలుతో బెదిరిస్తూ బహిరంగంగా చంపుతామని హెచ్చరించిన ఒంటెల సుమ,సత్యనారాయణ రెడ్డి మహిళలు,పోలీసులు వారి అనుచరులు వారి కి సహకరించిన అధికారులు నుండి రమాదేవి కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉన్నందున వెంటనే హైకోర్టు సుమోటో కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రొఫెసర్లు న్యాయవాదులు కోరారు. ప్రముఖ న్యాయవాది %ఎ% లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలోహైకోర్టు న్యాయవాలు పి పద్మారావు ప్రొఫెసర్లు వెంకట్ దాస్, వెంకట్, ఎం.లక్ష్మణ బోధి తదితరులు పాల్గొని పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి వివరాలు సేకరించినారు. వెంటనే హైకోర్టు సుమోటో కేసుగా నమోదు చేసి బాధ్యులైన ఒంటెల సుమ, ఒంటెల సత్యనారాయణ రెడ్డి, మహిళలు,పోలీసులు వాళ్ళ అనుచరులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మునిసిపల్ పోలీస్ రెవెన్యూ అటవి శాఖ అధికారులు అనేకసార్లు ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఆధారాలు ఎస్వీ రెసిడెన్సి సిసి ఫుటేజ్ లను పరిశీలించి సాక్షులను రికార్డు చేసిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా మౌనం ఉన్న గా ఉండడానికి కారణాలు బహిరంగ%శీ% చేయాలని న్యాయవాదులు ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు.



# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం: నగర మేయర్ వై సునీల్ రావు.

## ప్రాతినిత్యం 33వ డివిజన్ సంజయ్ నగర్ లో పర్యటించిన సునీల్ రావు...

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 20 )**

కరీంనగర్ నగర మేయర్ వై.సునీల్ రావు తను ప్రాతినిత్యం వహిస్తున్న 33వ డివిజన్ సంజయ్ నగర్ లో పర్యటించారు..ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న కాలనీకి చెందిన సైదాబేగంను పరమార్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పేద కుటుంబానికి చెందిన ఆమెకు ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు....అనంతరం సంజయ్ నగర్ కాలనీలో పాదయాత్ర చేస్తూ స్థానిక సమస్యలు,శానిటేషన్ పరిశీలించారు.వరద తాకిడికి పాక్షికంగా దెబ్బతిన్న డ్రైనేజీలను పరిశీలించి,తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు జరిగింది హుండీ ఆదాయం 128540=00 రూపాయలు వచ్చినవి. ఈ కార్యక్రమంకు భద్రాచలం డివిజన్ ఇన్స్పెక్టర్ ఈ వెంకటేశ్వర్లు గారు గ్రామ భక్తులు అర్చకులు సిబ్బంది హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రజాపాలన పై సాంస్కృతిక సారధి ఆట,పాట

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 20)**

ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి,సూచన మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్..ఆదేశానుసారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం చొప్పదండి నియోజకవర్గం రామడుగు, గుండి, గోపాల్ రావుపేట గ్రామాలలో సారధి కళాబృందం ఆట,పాటలతో విస్తృత ప్రచారం చేపట్టడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా ద్వారా రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేయడం, యువతకు 50వేల ఉద్యోగాల నియామకం,గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఆధార్ కార్డు ద్వారా మహిళా మణులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,500కే సబ్సిడీ ద్వారా గ్యాస్ బుడ్డి పంపిణీ,ఆసర పథకం, స్వయం సహాయక బృందాలకు నిధులు మొదలగు పథకాలపై కళాజాత నిర్వహించారు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేపై ప్రజలకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని తెలియజేయడం జరిగింది ప్రభుత్వ అధికారులే సర్వే చేస్తున్నారు కాబట్టి ప్రజలు పూర్తి సమాచారం అందించవలసిందిగా తెలియజేశారు కార్యక్రమంలో కళాకారులు టీం లీడర్ దుర్గంమురళి,ఓల్లాల వాణి, పొద్దుపొడిపు శంకర్,పుల్ల శ్రావణ్,గొల్లపల్లి శ్రీకాంత్ చారి, కైరి తిరుపతిగౌడ్,అర్చన,రాధా, సంధ్య,సోనీ,ఉదయ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పార్కు స్థలం కబ్జా చేస్తున్న పట్టించుకోని అధికారులు.

**(సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

పట్టణం లోని 34 వార్డు రాంచంద్ర రెడ్డి కాలనీ లో సర్వే నెంబర్ 403 లో మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రభుత్వం 1991 లో. %బా. గ్రా. చీశీ. 18/91/ఖూనా% ప్రభుత్వం లే అవుట్ చెసి 53 ప్లాట్ల ను పట్టణం లోని నిరుపేదలకు కేటాఇంచింది. ప్లాట్ లు చేయగా మిగిలిన స్థలాన్ని స్థానిక కాలనీ వాసుల కోసం మాస్టర్ ప్లాన్ ప్రకారం పార్క్ ఓపెన్ స్పేస్ కి వదిలి వేయడం జరిగింది. ఇటీవల కాలం లో కొంతమంది రియల్ ఎస్టేట్ బ్రోకర్ లు పార్కు స్టలం సర్వే నెంబర్ 403 లో దాదాపు వెయ్యి గజలకు పైగా పైగా ప్రైవేట్ వ్యక్తులు పార్కు స్థలం లో పత్రాలు సృష్టించి చిన్న చిన్న ప్లాట్లు చేసి.కోట్లు విలువ చేసే పార్కు స్టలం కబ్జా చెసి నిర్మాణాలు బోర్లు వేస్తున్న పట్టించుకోని మున్సిపల్ మరియు రెవిన్యూ అధికారులు. ఇట్టి విషయం పై స్థానిక కాలనీ వాసులు అధికారులకు ఫిర్యాదు చేసిన రెవిన్యూ మున్సిపల్ అధికారులు రాజకీయ ఒత్తిడికి తలొగ్గి కబ్జా రాయుళ్లు చేస్తున్న పార్కు స్థలం కబ్జా ల పై విచారణ చేసి చర్యలు తీసుకోవటం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికి కై జిల్లా ఉన్నత అధికారులు స్పందించి రాంచంద్ర రెడ్డి కాలనీ సర్వే నెంబర్ 403 లో మాస్టర్ ప్లాన్ పార్కు స్థలం కబ్జాల పై సమగ్ర విచారణ చెసి ఆక్రమణలు తొలగించి కోట్లు విలువ చేసే ప్రభుత్వ పార్కు స్థలం కాపాడి స్థానికుల సామాజిక అవసరాల కోసం పార్కు స్థలం వినియోగించాలని స్థానికులు కోరుతున్నారు






## సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4 వ

# మహాసభలు జయప్రదం చేయండి.

సిపిఎం ఆఫీసులో మహాసభల కరపత్రం విడుదల

సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)



ప్రజా పోరాటాల సారథి, కార్మిక వర్గ పార్టీ, ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభలు జనవరి 25 నుండి 28 తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయని, ప్రజలందరూ ఈ మహాసభల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక సిపిఎం ఆఫీస్ లో మహాసభల జయప్రదం కోరుతూ కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజల తరపున నికరంగా నిలబడి నిస్వార్థంగా పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్నాయి అన్నారు . సిపిఎం పార్టీ జాతీయ గుర్తింపు కలిగి నిరంతరం పేదలు కార్మికులు ఉద్యోగులు, కష్టజీవులు హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ ప్రజాస్వామ్యం లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం అంకితభావంతో ఉద్యమిస్తున్న సిపిఎం పార్టీ అని అన్నారు. పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ సిపిఎం. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న న్యాయ ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని దివాళి తీయి విద్యా వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మారింది. దేశంలో పేద ధనికుల మధ్య ఆర్థిక సమాధిలో విపరీతంగా పెద్ద ఎత్తున పెరిగాయి. దేశంలో ప్రజాస్వామ్యం ప్రజా హక్కులపై రాష్ట్రాల హక్కుల పై రాజ్యాంగం పై దాడి జరుగుతుంది ప్రజాస్వామ్యాన్ని కూని చేసే ప్రయత్నం చేస్తున్నారు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై మూయలేని భారాలు మోపుతుంది. ప్రజలు చెమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా అమ్మేస్తుంది. సంగారెడ్డి జిల్లాలో సింగూరు జలాలు సాగు త్రాగు ఇవ్వాలని జిల్లా సమృద్ధి కోసం నిధులు కేటాయించాలని సిపిఎం పోరాడింది . ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెతుకు సీమ పోరుబాట పేరుతో పాదయాత్ర నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన పార్టీ సిపిఎం అని అన్నారు లౌకిక ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకై మరియు అవినీతి అధిక ధరలు నిరుద్యోగం కు వ్యతిరేకంగా కార్మిక రైతాంగ హక్కుల కోసం కనీస వేతనాల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ ని ప్రజలందరూ ఆదరించి అండగా నిలబడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నర్సింలు భూషణం ఎండి ఖయ్యూం భూషణం తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 24 న ఖమ్మంలో జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమం ను

# జయప్రదం చేయండి

ప్రచార జాత వాహన ప్రారంభం కార్యక్రమంలో

జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

తెలుగు వెలుగు ప్రతినిధి

ఈనెల 24 ఆదివారం చెరుకూరు గార్డెన్స్ ఖమ్మంలో యాదవ్ వన సమారాధన కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. యాదవ వన సమారాధన కార్యక్రమం ను గ్రామాలలో, పట్టణాలలో ప్రచారం చేయుట కొరకు, యాదవులను చైతన్యం చేసి ఆహ్వానించడం కొరకుబుధవారం నాడు ఖమ్మంలో ప్రచార ఆటోలు, జీపులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఉన్నత, పేద వర్గాలు అనే తేడా లేకుండా ప్రతి యాదవ కుటుంబం మేమంతా యాదవులం అనే సంకల్పంతో సహాపంక్తి భోజనం చేయడమే కార్తీక మాసం యాదవ వనభోజన ప్రధాన ఉద్దేశమని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ, మరియు జిల్లా, రాష్ట్ర, జాతీయ అఖిలభారత యాదవ మహాసభ నాయకులుపాల్గొంటారని, కావున రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా ప్రతి యాదవ కుటుంబం పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో... చేతులు నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, తెల్లబోయిన రమణ కనక బండి విజయలక్ష్మి, పొదిల భూపతి, బండారు ప్రభాకర్, నన్నే బోయిన పద్మ,రాగం ప్రభాకర్, కన్నెబోయిన రవి, మేడుదుల మల్లేష్ ఫంకు మురళి మరియు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్

శంకర్‌పల్లి: నవంబర్ 20: తెలుగు వెలుగు:

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ కోరారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, మత్తు పదార్థాలతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోల్పోతున్నారన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితిలో వాహనాలు నడపరాదని తెలిపారు. పాఠశాలలో ర్యాగింగ్ చేయరాదని హెచ్చరించారు. ఎస్ఐ సుందరయ్య మాట్లాడుతూ యువత దురలవాట్లకు లోనుకాకుండా పట్టుదలతో చదవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## బాలల హక్కుల దినోత్సవం లో బాగంగా న్యాయ అవగాహనా సదస్సు

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు కరుణ స్కూల్, సంగారెడ్డి,సంగారెడ్డి జిల్లా , నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో బాలల హక్కుల దినోత్సవం లో బాగంగా న్యాయ అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా పశువులను తరలిస్తున్న బులేరో వాహనాన్ని పట్టుకున్న పోలీసులు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు

ఆసిఫాబాద్, నవంబర్ 20 పశువులను అక్రమంగా తరలిస్తున్న బులేరో వాహనాన్ని పట్టుకొని, ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఘటన జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. జైనూర్ ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండలంలోని కాలేజిగూడ వద్ద బుధవారం సాయంత్రం జైనూర్ ఏఎస్ఐ బాబర్ బేగ్ వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా కెరమెరి నుంచి వస్తున్న బొలెరో వాహనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అందులో నాలుగు ఎడ్లు తరలించడాన్ని గమనించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా పశువులకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో కెరమెరి మండలంలోని సుల్తాన్ గూడ కు చెందిన,ఫయాజ్, షేక్ హుస్సేన్ ను అదుపులోకి తీసుకొని వాహనాన్ని సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు జైనూర్ ఎస్సై సాగర్ ప్రకటనలో తెలిపారు .



## విద్యార్థికి విద్యతో పాటు ఉపాధి అవకాశాల శిక్షణ ఇప్పించడం మా బాధ్యత.

శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ప్రారంభమైన సిఆర్టి ట్రైనింగ్ సెంటర్.!

కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్

ఖమ్మం.తెలంగాణం, పాలేరు (నవంబర్ 20)

శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ నందు విద్యార్థులకు నేటి నుండి పది రోజులు పాటు సిఆర్టి ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని, కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థికి విద్యతో పాటు ఉపాధి అవకాశాల సంబందించిన శిక్షణ ఇప్పించడం తమ బాధ్యతలని, అందులో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ, ఇంజనీరింగ్ కాలేజీ యొక్క విద్యార్థి కాలేజీ వదిలి వెళ్ళేటప్పుడు ఉద్యోగ నియామక పత్రాన్ని అందిపుచ్చుకొని వెళ్ళినప్పుడు మాత్రమే ఆ విద్యార్థి తన లక్ష్యాన్ని సాదించినట్లని, దానికి కావలసిన అన్ని రకాల తోడ్పాటులు శ్రీ చైతన్య కాలేజ్ అందిస్తుందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన నైపుణ్యాలను అందించడంతోపాటు అత్యున్నత ఉద్యోగ అవకాశాలను కల్పించడం కోసం వారికి కావలసిన అన్ని రకాల శిక్షణను అందించడం తమ బాధ్యత అని, దానికి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు. ఈ భార్యక్రమానికి అతిథిగా గ్రాడ్ స్ట్రీట్ టెక్నికల్ హెడ్ బొద్దు నవీన్ మాట్లాడుతూ, తమ కంపెనీ విద్యార్థులకు ఉపాధి అవకాశాల్లో శిక్షణ అందించడంలో చాలా అనుభవం ఉంది అని, దేశంలోనే వివిధ కళాశాలలో ఇలాంటి శిక్షణ అందించి విద్యార్థులు ఉన్నత సాంకేతిక ఉద్యోగాలలో ఉపాది పొందేందుకు దోహదం చేశాయని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులకు విద్య ఎంత ముఖ్యమో దాని ద్వారా లభించే ఉన్నత ఉద్యోగం కూడా అంతే ముఖ్యమని అన్నారు. కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ, విద్యార్థులు నిరంతరంగా శ్రమిస్తూ ఉన్నత స్థానాలను అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, హెచ్ ఓ డి లు కృష్ణ ప్రసాద్, శ్రీ కుమార్, చిరంజీవి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## అన్నపురెడ్డిపల్లి లో ఘనంగా ముగిసిన రాజ్య స్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన....

అన్నపురెడ్డిపల్లి :నవంబర్ 20 (తెలుగు వెలుగు ప్రతినిధి)

అన్నపురెడ్డిపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల - జూనియర్ కళాశాల విక్రమ్ అంబలాల్ సారాబాయి ప్రాంగణంలో ఈనెల 18 నుంచి మూడురోజులుగా నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమ అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భావించి ప్రతి విభాగాన్ని అనుక్షణం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసి వసతులు కల్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నలుమూలలనుంచి వచ్చిన సుమారు 4000 వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ సదస్సులో దాదాపుగా 900 పైగా ప్రాజెక్ట్ లను విద్యార్థులు ప్రదర్శించగా సీనియర్, జూనియర్, ఐటీడీఏ విభాగాలుగా విభజించి న్యాయనిర్ణేతలు ఉత్తమ ప్రాజెక్టను ఆవిష్కరించిన 48 మంది విద్యార్థులును ఎంపిక చేసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలతో పాటు ప్రభుత్వ మెమంటోలు అందించి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సదస్సులో జిల్లానుంచి ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడటంతో ప్రత్యేకంగా అభినందించింది మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , ఎస్పీ రోహిత్ రాజ్ , విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వర చారి , జిల్లా సైన్స్ అధికారి చలపతి రాజు, సోషల్ వెల్ఫేర్ గురుకులాల జోనల్ అధికారిణి స్వరూప రాణి , విద్యాశాఖ డైరెక్టర్ మరియు పలువురు అధికారులు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య , రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు , పలువురు ప్రముఖులతో పాటు, అన్నపురెడ్డిపల్లి -అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు









# మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటు వేసిన తెలంగాణ సరిహద్దు గ్రామాల ప్రజలు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 20**

మహారాష్ట్రలో 288 అసెంబ్లీ సెగ్మెంట్ లకు బుధవారం జరిగిన ఎన్నికల పోలింగ్ లో ఆసిఫాబాద్ జిల్లాలోని సరిహద్దు గ్రామాల ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

కెరమెరి మండలంలోని పరంధోలి, ముకదంగూడ, అంతాపూర్.బోలాపటార్ గ్రామ పంచాయతీల పరిధిలోని 15 గ్రామాల ప్రజలు మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లాలోని రాజుర అసెంబ్లీ సెగ్మెంట్ ఎన్నికలకు కోసం అధికారులు నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా..3,597 మంది ఓటర్లు పాల్గొని ముచ్చటగా నాలుగోసారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుండగా..ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది తెలంగాణ సరిహద్దు ప్రాంతాల ప్రజలు ఇటు తెలంగాణ లో అటు మహారాష్ట్ర ఎన్నికల సమయంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్నా ప్రజలు తెలంగాణ మహారాష్ట్ర ప్రభుత్వాలా పతకాలు లబ్ధి పొందుతున్నారు పలువురు ఆరోపిస్తున్నారు



# ప్రపంచ పిల్లల దినోత్సవం సందర్భంగా ప్రగతి విద్యార్థులకు ప్రత్యేక పిక్నిక్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 20:**

ప్రపంచ పిల్లల దినోత్సవం (నవంబర్ 20) సందర్భంగా రాయికల్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రగతి విద్యాసంస్థ విద్యార్థులకు పర్యావరణం మధ్య అనుభూతిని అందించేలా ప్రత్యేక పిక్నిక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పిక్నిక్‌లో విద్యార్థులు ఆహ్లాదకరమైన ఆటలతో పాటు ప్రకృతితో మమేకమయ్యే అవకాశాన్ని పొందారు.పాఠశాల టీచర్లు, సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థులు వివిధ దేవాలయాలతో పాటు, గ్రీనరీలతో నిండి ఉన్న పార్క్‌లోకి తీసుకెళ్లబడ్డారు. అక్కడ పిల్లలు పలు ఆటలు ఆడుతూ ఉల్లాసంగా గడిపారు.పిల్లలకు బోధనతో పాటు వినోదం, విశ్రాంతి కూడా ముఖ్యమని గుర్తుచేసేలా ఈ పిక్నిక్ ఏర్పాటు చేశారు.అంతేకాకుండా,పిల్లల శక్తి, సంతోషం అనేవి ప్రపంచానికి శాంతి, అభివృద్ధికి బలంగా నిలుస్తాయని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తెలిపారు. ఈ పిక్నిక్ పిల్లలందరికీ ఒక చిరస్మరణీయ అనుభవాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బాలె శేఖర్,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 20**


రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి పొలస శ్రీధర్ ఆల్లిపూర్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న 300 మంది విద్యార్థులకు ఉచితంగా 60000 ల రూపాయల విలువ గల టీ షర్ట్ లు బుధవారం రోజు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్.ఉపాధ్యాయులు,ఏఏపిసి చైర్మన్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిర్మల్ డీఈవో గా రామారావు బాధ్యతలు స్వీకరణ.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 20**

నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా రామారావు బుధవారం డీఈవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు నిర్మల్ జిల్లా డిఈఓ గా విధులు నిర్వహించిన రవీందర్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు నూతన డి ఈ ఓ గా వచ్చిన రామారావుకు జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.



### కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం పరిధిలోకి వేములవాడ రాజన్న దేవాలయాన్ని తీసుకువచ్చిన

# ఘనత బండి సంజయ్ ది.

**ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు...**

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మీ ఎమ్మెల్యేలను కలుపుకొని పోయి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు..**

**కేంద్రమంత్రి బండి సంజయ్ చిల్లిగవ్వ తేకపోతే అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయ్..?**

**బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు...**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 20)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న దేవాలయాన్ని కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ పరిధిలోకి తీసుకువచ్చిన ఘనత బండి సంజయ్ కుమార్ దని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. బుధవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా బండి సంజయ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. బండి సంజయ్ కుమార్ కేంద్రమంత్రి అయ్యాక చేస్తున్న అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కనబడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రమంత్రి అయ్యాక బండి సంజయ్ కుమార్ వేములవాడ ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించారని , అందులో భాగంగా ఇటీవల కేంద్ర ఆర్కిటెక్చర్ బృందం రాజన్న ఆలయం మాస్టర్ ప్లాన్ తో పాటు పరిసరాలన్నిటినీ పరిశీలించిందన్నారు. బండి సంజయ్ కుమార్ చొరవతో కోట్ల రూపాయల నిధులతో రాజన్న దేవాలయ ముఖ చిత్రం మారనుందన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వ నిధులతో చొప్పదండి, మానకొండూరు నియోజకవర్గాలలో చేయిస్తున్న అభివృద్ధి పనుల విషయంలో మీ ఎమ్మెల్యేలను కలుపుకొని పోయి శంకుస్థాపనలు చేసిన విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియదా.? కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతుంటే ముఖ్యమంత్రి చిల్లి గవ్వ తేలేదని మాట్లాడడం అవివేకమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం , సీఎం రేవంత్ రెడ్డి తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి పనికిమాలిన రాజకీయ వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు, డిక్లరేషన్లు అన్నింటినీ కాంగ్రెస్ గాలికి వదిలేసిందని, నేడు ఉద్దెర ముచ్చట్లు మాట్లాడుతూ, అనవసరమైన రాజకీయాలు చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు.



# బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 20:**

బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా, బుధవారం ఉదయం 5.00 గంటలకు బిఆర్ఎస్ పార్టీ రాయికల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ మరియు పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్ కుమార్ లను అక్రమ అరెస్ట్ లు చేసిన రాయికల్ పోలీసులు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ..రాష్ట్రంలో ఎక్కడ రేవంత్ రెడ్డి పర్యటన ఉన్నా అర్ధరాత్రి,అపరాత్రి అనే తేడా లేకుండా,బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేయటం బాధాకరం, అప్రజాస్వామికం అని అన్నారు.




### పంచాయతీరాజ్ చట్టంలో కీలక మార్పు..

# ఇక కండిషన్ లేనట్లే

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 20**

త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తులు సైతం పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. ఆ మేరకు ప్రస్తుతం ఉన్న పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేటర్, కౌన్సిలర్‌గా పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు ఉన్న వ్యక్తులే అర్హులు. దీనితో చాలా మంది పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరికీ పోటీచేసే అవకాశం కల్పించాలని క్షేత్ర స్థాయిలో డిమాండ్ వస్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుత చట్టానికి సవరణ చేయాలని భావిస్తున్నట్టు సెక్రెటేరియట్ వర్గాల్లో టాక్ నడుస్తున్నది.

**త్వరలోనే చట్ట సవరణ**


ఇకపై ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వ్యక్తులు సైతం లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించనుంది. ప్రస్తుత చట్టంలో జూన్1, 1995 తర్వాత మూడో సంతనం ఉన్న వ్యక్తులు పోటీచేసేందుకు అనర్హులు. ఈ నిబంధనను తొలగించాలని చట్టం నుంచి సవరించేందుకు సీఎం సానుకూలంగా ఉన్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. త్వరలో జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో చట్ట సవరణ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. ముందుగా సమగ్ర కుటంబ రాజకీయ, ఆర్థిక సర్వే పూర్తయిన వెంటనే, బీసీ జనాభా లెక్కింపు, రిజర్వేషన్లను ఫైనల్ చేయనున్నారు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న పంచాయతీ, మున్సిపల్ చట్టాలను సవరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ చట్టంలో సర్పంచులపై వేటు వేసే అధికారం కలెక్టర్లకు అప్పటి ప్రభుత్వం కట్టపెట్టింది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చినా బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచులపై కలెక్టర్లు వేటు వేసే నిబంధనను తొలగించాలని భావిస్తున్నట్లు తెలుస్తున్నది.




# సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**తెలుగు వెలుగు ప్రతినిధి రాయికల్ రూరల్ నవంబర్ 20**

జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశం మేరకు రాయికల్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన కనికరపు జలజ కు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 26 వేల రూపాయల విలువగల చెక్కును రాయికల్ మండల నాయకులు జాన గోపి,ప్రవీణ్ అందజేశారు.



# కూలగణన కార్యక్రమనీ పరిశీలించిన వాంకిడి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 20**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాన్ని. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు అదేశాల మేరకు.సర్వే ను మంగళవారం వాంకిడి మండలం లోని రామ్ నగర్ లో కొనసాగుతున్న కుల గణన కార్యక్రమ వాంకిడి మండల అధ్యక్షుడు నారాయణ టౌన్ అధ్యక్షుడు అనిల్ తో కలిసి పరిశీలించారు ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మండొకర్ అనిల్ . యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు దుర్గం జీవన్ . కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు మండో కార్ తూ ర్పు బాయి బెండరా గ్రామ అధ్యక్షులు వఢై పాండురంగ ,తుకారాం సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు



# క్రియాశీల సభ్యత్వం తీసుకున్న మాజీ మండల అధ్యక్షుడు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 20**

మంచిర్యాల జిల్లా తాండూర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి చేతుల మీదుగా జిల్లా పార్టీ కార్యాలయంలో క్రియాశీల సభ్యత్వం తీసుకున్న బిజెపి సీనియర్ నాయకుడు పూర్వ మండల అధ్యక్షులు రామగౌని మహీధర్ గౌడ్ వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు



# సిరిసిల్ల జిల్లాపై సీఎం వరాల జల్లు

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**వేములవాడ,నవంబర్20తెలుగు వెలుగు:**

రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, భూమి పూజలు చేసారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం రూ.694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేసారు. రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించారు. రూ. 45 కోట్లతో చేపట్టే మూలవాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసారు. రూ. 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు సీఎం భూమి పూజ చేసారు. రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు, రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేపట్టారు. రూ.235 కోట్లతో 4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేసారు. మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపన చేసారు. సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంధాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ చేసారు. 631 శివశక్తి మహిళా సంఘాలకు రూ.102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును సీఎం రేవంత్ పంపిణీ చేసారు. ఉదయం వేములవాడ రాజన్న ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆపై శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆపై ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. వేములవాడలో రూ.127.65 కోట్లతో అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈక్రమంలో ఆలయ సమీపంలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. అనంతరం గుడి చెరువులో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. రాజన్న ఆలయంలో దర్శనానంతరం సీఎం రేవంత్ ప్రజా విజయోత్సవం సభలో పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్, శ్రీధర్ బాబు, దామోదర రాజానర్సింహా, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు.



# స్టీల్ ప్లాంట్ కోసం ఏం చేశావు

## పదేళ్లుగా ఎంపిగా అవినాశ్ చేసిందేమిటి

## సోషల్ మీడియా సైకోల భరతం పట్టాల్సిందే

## పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్

**కడప,నవంబర్20తెలుగు వెలుగు:**

కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఏం చేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ప్రశ్నించారు.పదేళ్లు స్థానిక ఎంపీగా ఉన్న అవినాష్‌రెడ్డి కడప స్టీల్‌ప్లాంట్ కోసం ఏం చేశారని నిలదీశారు. టెంకాయలు కొట్టి నిరసన తెలిపారు. బుధవారం కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలు ఇలాంటి నాయకులను ఎన్నుకునే ముందు ఆలోచించుకోవాలని షర్మిల అన్నారు. గత ఐదేళ్లలో స్టీల్ ప్లాంట్ కోసం జగన్ చేసిందేమీ లేదన్నారు. కేవలం టెంకాయలు కొట్టే ఫ్యాక్టరీగానే గత పాలకులు తయారు చేశారన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలకే పరిమితమైందని, చెల్లి పెళ్లి చేయాలి మళ్లీ మళ్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. పేద ప్రజల కోసం, కడప ప్రాంత అభివఅద్ధి కోసం వైఎస్సార్ చిత్తశుద్ధితో దీన్ని తీసుకొచ్చారని అన్నారు. 10 వేల ఎకరాల్లో రూ.20 వేల కోట్ల పెట్టుబడితో 20 మిలియన్ల టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలన్నది ఆయన ఆశయమని, దీని ద్వారా 25 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశముందని చెప్పారు. వైఎస్సార్ చనిపోయిన తర్వాత వచ్చిన నాయకులందరూ స్టీల్ ఎ÷-లాంట్ ఊసే లేకుండా చేశారని విమర్శించారు. సెయిల్ ద్వారానే ప్లాంట్ నిర్మించాలని విభజన హామీల్లో ఉందని గుర్తు చేశారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే నిర్మాణం జరిగి ఉండేదన్నారు. ఏపీ పట్ల బిజెపికి చిన్నచూపు ఉందని, ప్రత్యేక హోదాతో పాటు మిగిలిన హామీలను సైతం ఆ పార్టీ తుంగలో తొక్కిందని షర్మిల ధ్వజమెత్తారు. కడప ప్రాంత అభివఅద్ధికి స్టీల్ ఎ÷-లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ ఉద్యమబాట పడుతుందని, అవసరమైతే నిరవధిక నిరాహార దీక్షకూ సిద్ధం అని షర్మిల అన్నారు. ఇకపోతే సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టేవారిని కఠినంగా శిక్షించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తనతో పాటు వైఎస్ విజయమ్మ, సునీతపై పోస్టులు పెట్టించింది వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డి అని పోలీసులు నిర్ధరణకు వచ్చారని.. అలాంటప్పుడు ఆయన్ను ఎందుకు విచారించడం లేదని ప్రశ్నించారు. వైకాపా 'సోషల్ సైకో' వర్రా రవీందర్‌రెడ్డి కేసులో అవినాష్‌ను విచారించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులకు సజ్జల భార్గవరెడ్డి మూలకారణమన్నారు. ఆయన్ను ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. అసభ్య పోస్టుల వెనక ఎంత పెద్ద తలకాయలు ఉన్నా.. ఏ ప్యాలెస్‌లో దాక్కున్నా పోలీసులు వదిలిపెట్టవద్దు. పోస్టులు పెట్టిన వారిని మాత్రమే పోలీసులు పట్టుకుంటున్నారు. వారి వెనకున్న వారిని ఎప్పుడు అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. తెర వెనకున్న వారిని వదిలేస్తే న్యాయం జరగదు. 33శాతం మహిళలు అసెంబ్లీలో ఉండాలని నిత్యం చెప్పే వారే సోషల్ మీడియా వేదికగా అసభ్య ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు. సమాజంలో మహిళలు ఎదగకూడదనే ఇలాంటి దాడుల చేస్తున్నారు. వివేకా హత్య కేసులో సునీతకు అండగా ఉంటాను. ఆ కేసులో అసలు దోషులెవరో కనిపెట్టి శిక్షించాలని షర్మిల డిమాండ్ చేశారు.




# విద్యార్థిని కరిచిన పాము

## ఆస్పత్రికి తరలించిన ప్రిన్సిపాల్

**హైదారాబాద్,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం మూసీ ప్రాజెక్టు దగ్గర గల జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల వసతి గృహంలో ఉండే గణేష్ అనే విద్యార్థికి పాము కరిచింది. విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతున్నాడు. కాగా, గురుకులాలను ప్రభుత్వం గాలికి వదిలేయడంతో విద్యార్థులు ఎప్పుడు ఏం జరుగుతుందేమోనని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. మరికొంత మంది విద్యార్థులు గురుకులాలను వదిలి ఇంటి బాటపడుతున్నారు. సంవత్సర కాలంలోనే గురుకులాలను ఇరవేండ్ల వెనక్కి తీసుకెళ్లిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై విద్యార్థి సంఘాలు, మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# జూలూరుపాడులో నిలిచినపోయిన పత్తి కొనుగోళ్లు

## రహదారిపై బైఠాయించిన రైతులు.. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

ఆరుగాలం కష్టపడి పంటలు పండించి మార్కెట్‌కు తీసుకొస్తే అధికారులు కొనుగోళ్లు నిలిపివేయడంపై రైతన్నలు కన్నెర్ర చేశారు. వ్యాపారుల తీరును నిరస్తూ ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు వ్యవసాయ ఉప మార్కెట్‌లో వ్యాపారులు పత్తి కొనుగోళ్లను నిలిపివేశారు. దీంతో అధికారులు, వ్యాపారుల నిబంధనలను నిరసిస్తూ రైతులు ఆందోళనబాట పట్టారు. జూలూరుపాడు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. రైతుల ఆందోళనతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 3 కిలోమీటర్ల మేర వాహనలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులను బుజ్జగించే ప్రయత్నం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# సీఎం రేవంత్ నిర్లక్ష్యానికి 42 విద్యార్థి ప్రాణాలు

## గురుకులాల్లో కానరాని వసతులు : హరీశ్‌రావు

**హైదరాబాద్,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

నల్లగొండ జిల్లా కేతెపల్లి మండల పరిధిలోని బీసీ గురుకులంలో ఓ విద్యార్థి పాముకాటుకు గురయ్యాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో పాము కాటుకు గురై మరో గురుకుల విద్యార్థి ఆసుపత్రి పాలైన వార్త తీవ్రంగా కలిచివేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన పిల్లలు ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రుల్లో చేరుతుండడం సిగ్గుచేటన్నారు. గురుకులాల్లో కుక్కకాట్లు, ఎలుక కాట్లు, పాము కాట్లు సాధారణంగా మారడం దురదృష్టకరమన్నారు. విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలు తన వద్దనే ఉన్నా ముఖ్యమంత్రి ఏనాడు సమీక్ష చేయడని హరీశ్‌రావు మండిపడ్డారు. పురుగులన్నం తినలేక విద్యార్థులు ఆకలితో అలమటించినా పట్టించుకోడు... ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు ఆస్పత్రుల పాలైన పట్టించుకోడు. టీచర్లు కావాలంటూ విద్యార్థులు రోడ్డెక్కినా పట్టించుకోడు... పాముకాట్లు, కుక్క కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులతో ఆసుపత్రుల పాలైనా పట్టించుకోడని విమర్శించారు. మీ 11నెలల కాలంలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికైనా కళ్ళు తెరవండి అని ఎన్నిసార్లు మొత్తుకున్నా పట్టించుకోవాలని హరీశ్‌రావు కోరారు. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం ఖరీదు 42 మంది విద్యార్థుల ప్రాణాలన్నారు. విద్యాశాఖ ప్రక్షాళన అంటూ ప్రగల్భాలు పలకడం కాదు రేవంత్ రెడ్డి.. గురుకులాల్లో కనీస సౌకర్యాలు కల్పించి, విద్యాబోధన జరిగేలా చూడండి. అభం శుభం తెలియని చిన్నారుల ప్రాణాలు కాపాడండి అని హరీశ్‌రావు కోరారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి చదరంగం పోటీలు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో తెలుగు వెలుగు నవంబర్ 20**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాస్థాయి చదరంగం పోటీలను ఈనెల 24న ఆసిఫాబాద్ లోని టీవీ వి గర్ల్స్ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో నిర్వహించడం జరుగుతుందని కొమరం భీం జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ సంపత్ కుమార్ ఉపాధ్యక్షులు బి ఉపేందర్ టోర్నమెంట్ కన్వీనర్ ఎం రవీందర్ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు 5 వేల రూపాయల నగదు పారితోషకంతో ఏడవ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓపెన్ టు ఆల్ విభాగాలలో పోటీలను నిర్వహిస్తున్నామన్నారు పోటీలు రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ నైన్ అండర్ 11 అండర్ 13 అండర్ 14 అండర్ 15 విభాగాలలో నిర్వహిస్తున్నామన్నారు క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు ఎంట్రీ ఫీజు 200 రూపాయలు చెల్లించి పోటీలలో పాల్గొనవచ్చా అన్నారు పూర్తి వివరాలకు చీఫ్ ఆర్బిటర్ అంబాల కల్పన ,ఎం శృతి ఫోన్ నెంబర్ 8978146 456 సంప్రదించాలన్నారు వారు పేర్కొన్నారు.



## రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో

# షీ టీంపై విద్యార్థులకు అవగాహన

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, నవంబర్ : 20**

రెబ్బెన : కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలు, షీ టీమ్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఆకతాయిలు వేధిస్తే వెంటనే షీ టీంకు సమాచారం అందించాలని షీ టీమ్ జిల్లా ఇంచార్జ్ వెంకటేశ్వర్లు సూచించారు. ఈవ్ టీజర్లు, స్టాకర్లు మరియు వేధించేవారిని అరెస్టు చేయడానికి బృందాలు చిన్న సమూహాలలో పనిచేస్తాయి. విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని, బాగా చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని తెలిపారు.




# ధరణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి:

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి, నవంబర్ : 20**

ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ రకాలైన భూ సమస్యలపై ధరణి పోర్టులో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ, ధరణి పోర్టులలో విరాసత్, భూ విస్తీర్ణం సవరణ, పేరు సవరణ, నిషేధిత జాబితాలలో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులకు తెలిపారు.



# బస్సును ఢీకొట్టిన ట్రాక్టర్.. ఐదుగురు విద్యార్థులకు గాయాలు

**నాగర్‌కర్నూల్,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

స్కూల్ బస్సును ట్రాక్టర్ ఢీకొట్టడంతో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలానికి చెందిన ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు 20 మంది విద్యార్థులతో స్కూల్‌కు వెళ్తుండగా.. ట్రాక్టర్ ఢీ కొట్టడంతో పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో ఐదుగురు విద్యార్థులకు గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఎమ్మెల్యే గాంధీ పై చేసిన వాక్యాలు సరికాదు...

**అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత కేసిఆర్దే...**

**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 50 వేల ఉద్యోగాలు...**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిరుమర్తి రాజు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరికెపూడి గాంధీపై బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజ్ చేసిన వాక్యాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తి రాజు తీవ్రంగా ఖండించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత మీది మీ పార్టీది మీరు మీ నాయకులు నోటికీ వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మా ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజలకు అందుబాటులో ఉన్నాం మీ కేసీఆర్ ఫామ్ హౌస్ కి మాత్రమే పరిమితమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మమ్మల్ని మా పార్టీని ఆదరించి అధికారం ఇచ్చారు మేము వారికోసం మాత్రమే పని చేస్తామని అన్నారు. మీరు అధికారం పోయిందని అహంకారంతో నోటికొచ్చినట్లు మతిభ్రమించి మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గత పది సంవత్సరాలు మీరు చేసిన పాపాలు కబ్జాలు అవన్నీ బయటికి తీసే రోజు దగ్గరలో ఉన్నాయనీ నిత్యం ప్రజల్లో ఉంటున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గాని శేర్లింగంపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే,పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ గారిపై ఇలాంటి మాటలు ఇంకొకసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని చిరుమర్తి రాజు హెచ్చరించారు. చౌకబారిని మాటలు మాట్లాడితే ఊరుకోమని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, నోరు అదుపులో పెట్టుకోవాలని ఈ సందర్భంగా అన్నారు.



# కెపిహెచ్బి కాలనీ దోబీ ఘాట్ బ్రాహ్మణ సంఘ భవనం చుట్టూ నిర్మించే ప్రహరీ గోడ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తెండి...

**మాధవరం కృష్ణారావు**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కెపిహెచ్బి కాలనీలోని దోబీ ఘాట్ బ్రాహ్మణ సంఘ భవనం చుట్టూ నిర్మించే ప్రహరీ గోడ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం నాడు కె.పి.హెచ్.బి కాలనీ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి బ్రాహ్మణ సంఘ భవనం మరియు దోబీఘాట్ ప్రాంతాలను జిహెచ్ఎంసి డిసి వంశీ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ దోబీ ఘాట్ మరియు బ్రాహ్మణ సంఘ భవనం చుట్టూ నిర్మించే ప్రహరీ గోడ పనులను త్వరగా పూర్తి చేయాలని అదేవిధంగా వాటికి సంబంధించిన గేట్లను ఏర్పాటు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఈ. ఈ శ్రీనివాస్ డి ఈ శ్రీదేవి ఏఈ సాయి ప్రసాద్, రాజేష్ రాయ్, సాయిబాబా చౌదరి, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని తులసి వనంలో సీనియర్ నాయకులు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవ కార్యక్రమంలో పి ఎ సి చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు ఆరికెపూడి గాంధీ, కూకట్పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావులో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నాయకులు ప్రసాద్ ,కాశినాథ్ యాదవ్, పోశెట్టి గౌడ్, ఆదర్శ్, రాజు తదితరులు పాల్గొన్నారు.





# కెసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాలు చేసిన అభివృద్ధి పది నెలల్లో చేశానన్నడం విడ్డూరం...

**ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం...**

**ముందుగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలుపరచండి...**

**మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వివేకానంద నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆరోపించారు. వేములవాడలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జరుపుతున్నటువంటి విజయోత్సవ సభను ఉద్దేశించి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరములు పాలించి కేసీఆర్ ఏం చేయలేరు నేను ముఖ్యమంత్రి పది నెలలు కాలేదు నన్ను దింపేయాలని కుట్ర చేస్తున్నారని అనడం విస్మయాన్ని కలిగిస్తోందన్నారు.నేను వచ్చిన పది నెలల్లోనే చాలా చేశానని 50,000 ఉద్యోగాలు ఇచ్చాను, రైతులకు 18,000 కోట్లు 23 లక్షల కుటుంబాలకి రుణమాఫీ చేశాననీ అలాగే కొడంగల్ లో భూమి సేకరిస్తుంటే కేటీఆర్ , హరీష్ రావు అడ్డుపడుతున్నారని కలెక్టర్ ని ఆర్డీవో ని మరియు అధికారులను కొట్టించారని అబద్ధాలు ఆడుతున్నారన్నారు. మరి కలెక్టర్ ఏమో మా మీద దాడి చేయలేదని చెపుతుంటే మరి మీకు ఏ అధికారి ఫిర్యాదు చేశారనీ రైతులను ఎందుకు అరెస్టు చేయించారో చెప్పాల్సిన బాధ్యత మీ మీద ఉందన్నారు. ఒక వైపు బాధితులు మాకు ఉన్న భూమిని ఇస్తే మాకు ఇబ్బంది అవుతుంది మా భూమి ఇవ్వలేము అని చెప్పి చెబుతూ ఉంటే వాళ్ల మీద కేసులు పెట్టి జైలుకు పంపించడం జరిగిందనీ నిజంగా మీ నియోజకవర్గ ప్రజలు మిమ్మల్ని గెలిపించి ముఖ్యమంత్రిని చేసినారని అంటున్నారో మరి ఆ ప్రజలను మీరు ఒప్పించి భూమి తీసుకొని మంచి చేయాలని ఉద్దేశం ఉంటే వాళ్లని అరెస్టు చేసి జైలుకు ఎందుకు పంపించారనీ ప్రశ్నించారు. మీరు ప్రసంగించిన సమయంలో 10 శాతం కూడా మీరు చెప్పిన హామీలు మీరు చేసిన పనుల గురించి వివరించకపోగా మిగిలిన 90 శాతం కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ గురించి మాట్లాడడం సరిపోయింది కానీ మీరు ప్రజలకు చేసింది ఏం లేదని కెసిఆర్ హరీష్ రావు కేటీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ కూడా మీరు దిగిపోవాలని కోరుకోవడం లేదన్నారు. మీరు ఐదు సంవత్సరాలు ప్రభుత్వం నడిపించి ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు 420హామీలను నెరవేర్చాలని మీరు ఏదైతే కెసిఆర్ 10 సంవత్సరాలలో చేయని పని 10 నెలలు చేసినారని మీరు అంటున్నారు దానికి రెఫరెండమే అనుకొని మీరు గెలిచిన 65 అసెంబ్లీ స్థానంలో కానీ మీరు జాయిన్ చేసుకొని జాయిన్ చేసుకున్నామని చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. పది నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కానీ మీరు పీఏసీ చైర్మన్ ఇచ్చిన శేర్లింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీని కానీ రాజీనామా చేసి పోటీ చేసి గెలిపిస్తే ప్రజలు ఆమోదించినట్టుగా ఉంటుంది కానీ మీకు వాక్చాతుర్యం ఉందని 2023 లో జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో ప్రజలను మభ్యపెట్టి గెలిచి ప్రజలను మోసం చేశారని మాధవరం రంగారావు అన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజక వర్గం లోని, బాలనగర్ కి చెందిన మేడ చందర్ లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా 60 వేల రూపాయలకు సంబంధించిన చెక్కును కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయంలో బుధవారం రోజున నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య, కిట్టు, శివ చౌదరి, అరుణ్ ,అస్లాం, సుంకన్న, ఆది రెడ్డి, పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేటలో నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన జనసేన నేత ముమ్మారెడ్డి...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నిజాంపేట్ లో కరూర్ వైశ్యా బ్యాంక్ ఎదురుగా వున్న గోకుల్ భువనం అపార్ట్మెంట్లో మేడిధి వెంకటేశ్వరరావు, వరలక్ష్మి నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ మన జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఆడబాల షణ్ముఖ, పోలెబోయిన శ్రీనివాస్, కళ్యాణ్,పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.



# "పంచముఖ హనుమాన్" దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

యాంత్రిక జీవనానికి అలవాటు పడిన ప్రజలు ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత పొందుతారని స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.బుధవారం గాజులరామారం డివిజన్ బతుకమ్మ బండలో పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి,అవధూత గిరి మహారాజ్ ల పర్యవేక్షణలో నిర్వహించిన పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచముఖ హనుమాన్ దీవెనలతో ప్రజలంతా పూర్తి ఆరోగ్యంతో,అష్టైశ్వర్యాలతో తులతూగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్,సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్,నాయకులు ఇబ్రహీం,సుంకరి చందు, ఇమ్రాన్ బేగ్,సాయిబాబా, హమీద్,విఠల్,మల్లేష్,ఆసిఫ్, రంజాన్,గోవర్ధన్ రెడ్డి,జునైధ్, ప్రసాద్,ఆలయ కమిటీ సభ్యులు పరమేష్ స్వామి, చెట్ల వెంకటేష్,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు..



# కాంగ్రెస్ నాయకురాలు బండి సుధను అభినందించిన కాంగ్రెస్ నేత బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ లోని మహిళా పార్కును బాగా నిర్వహించినందుకు స్థానిక కాంగ్రెస్ నాయకురాలు బండి సుధకు నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ప్రతినిధులు ఆమెకు ఉత్తమ పార్కు నిర్వహణ అవార్డును ఈ నెల 10న గచ్చిబౌలిలో అందజేశారు. అవార్డుతో బండి సుధ బుధవారం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ని బాలనగర్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను రమేష్ అభినందించారు. మరిన్ని పార్కుల నిర్వహణను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి, కుక్కల రమేష్ ,మధు గౌడ్, రాజేందర్, రమాదేవి ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అభయ ఆంజనేయ స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవంలో పాల్గొన్నా

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లంపేట్ పరిధిలోని హైరైస్ పి.వి.ఆర్ లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ:సంతోషాలతో ఉండాలని అభయ ఆంజనేయ స్వామిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# దేవాలయాలు ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయి: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి,ఈ విశాలాక్షి విశ్వేశ్వర స్వామి దేవస్థానం వద్ద నిర్వహించిన రాజగోపుర శిఖర కలశ స్తంభన పూజా మహోత్సవానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ పురాతన కాలంలో దేవాలయాల నిర్మాణంలో వేద పండితులు అనేక శక్తులతో స్వామివారిని ప్రతిష్టాపన చేయడం వలన ఆ పరిసర ప్రాంతాలు కూడా శక్తివంతమవుతాయని,తద్వారా మనము దేవాలయాలను సందర్శించినప్పుడు తెలియని శాంతన,మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గంగయ్య నాయక్,కౌన్సిలర్ డప్పు కిరణ్,సీనియర్ నాయకులు బూర్గుబావి హన్మంత్ రావు,ఆలయ కమిటీ చైర్మన్ బూర్గుబావి సత్యనారాయణ,నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# చిల్లరగా మాట్లాడుతున్న రేవంత్

## సిఎం అన్న విసయం మరచి మాటలా

## అబద్దాలు,మోసాలతో అధికారంలోకి వచ్చారు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**వరంగల్,నవంబర్20తెలుగు వెలుగు:**

సీఎం అనే విషయాన్ని మరిచిపోయి రేవంత్ రెడ్డి చిల్లరగా, చీటర్‌గా మాట్లాడుతున్నారని విమర్శలు మాజీ మంత్రి,బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు చేశారు.తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు ప్రశ్నించారు. ఉద్యమ సమయంలో టిడిపి ఎమ్మెల్యేలందరం రాజీనామా చేస్తే... రేవంత్‌రెడ్డి తప్పించుకొని తిరిగారని ఆరోపించారు. రేవంత్ మినహా తామంతా టీడీపీలోనే ఉంటూ తెలంగాణ కోసం చంద్రబాబుపై పోరాటం చేశామని గుర్తు చేశారు. ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. అబద్దాలు, మోసాలు, తప్పుడు ప్రమాణాలతో అధికారంలోకి వచ్చారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. హనుమకొండలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దయాకర్ రావుతోపాటు బీఆర్ఎస్ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. కాళోజీ నారాయణరావు గురించి గొప్పలు చెప్పే రేవంత్ రెడ్డి ఏ రోజైనా కలిశారా, పరిచయం చేసుకున్నారా అని నిలదీశారు. ఉద్యమం కోసం అనేకసార్లు కాళోజీని కేసీఆర్ కలిశారని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసే బాబ్లీ ప్రాజెక్టుపై టిడిపి ఎమ్మెల్యేలు అప్పట్లో పోరాడితే రేవంత్ రెడ్డి తప్పించుకుని వచ్చారని గుర్తు చేశారు. ఎర్రబెల్లి దయాకర్ రావు రాక్షసుడు అంటూ రేవంత్ మాట్లాడారని,ప్రజల కోసం, ప్రజల అవసరాల కోసం పోరాడే రాక్షసుడని కౌంటర్ ఇచ్చారు. ప్రజల కోసం దేనికైనా తెగిస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో కేసీఆర్ తర్వాత వరుసగా ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి దయాకర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచి తరిమిస్తే రంగారెడ్డి జిల్లాలో పోటీ చేశారని ఎద్దేవా చేశారు. కేసీఆర్, హరీష్, కేటీఆర్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. సంవత్సర కాలంలో మహిళల అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని దయాకర్ రావు డిమాండ్ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడం పక్కన పెడితే రేవంత్ బంధువులు కోటీశ్వరులు అవుతున్నారని ఆరోపించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఏమి అమలు చేశారో చెప్పాలన్నారు. మహిళలకు 2500 నగదు, తులం బంగారం ఏమైందని అన్నారు. రేవంత్ రెడ్డి ఒక గంజాయి మొక్క అని దాన్ని పీకేయడానికి కాంగ్రెస్ నేతలు




సిద్ధమవుతున్నారని కామెంట్ చేశారు. ప్రజా విజయోత్సవ సభకు ఎంతమంది మంత్రులు వచ్చారు అని దయాకర్ రావు గుర్తు చేశారు. సభకు మంత్రులతోపాటు స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి రాలేదని అన్నారు. కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక ల్యాండ్ మాఫియా అని మండిపడ్డారు. సోనియా గాంధీని బలిదేవత అన్న రేవంత్ ఇప్పుడు అమ్మ అంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ సభ ఒక వంచన సభ అని మాజీ స్పీకర్ మధుసూదనాచారి మండిపడ్డారు. నాలుగు లక్షల 25 వేల కోట్లు అప్పుచేసిన కేసీఆర్ వనరులు సృష్టించారని అన్నారు. రేవంత్ రెడ్డి 11 నెలల కాలంలో 85 వేల కోట్లు అప్పు చేశారని ఇలా అప్పు చేసి ఏ పథకాన్ని అమలు చేయకుండా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు. రేవంత్ రెడ్డి పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిందన్నారు. వరంగల్ సభతో రేవంత్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైందని అన్నారు. రేవంత్ రెడ్డి అన్నట్టు కొడంగల్‌లో కాంగ్రెస్ నేతలను రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను అధికారులను ప్రజలు తొక్కుతున్నారని పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి అహంకారంతో వ్యవహరిస్తు న్నారని రాణి రుద్రమ, సమ్మక్క సారలమ్మ పౌరుషంతో మహిళలు తిరగబడతారని చెప్పారు. అల్లుడు కోసం ఫార్మసిటి, అన్నదమ్ముల కోసం ఫోర్త్ సిటీ కట్టబెట్టారని రెడ్డి ఆరోపించారు. అదానితో కుమ్మక్కై వియ్యంకునికి ప్రాజెక్టులు కట్టబెడుతున్నారాన్నారు.

# ఆక్వా ఎగుమతులపై అంతర్జాతీయ ప్రభావం

## ధరలు తగ్గడంతో నష్టాల్లో రైతులు

**ఏలూరు,నవంబర్20తెలుగు వెలుగు:**

ప్రభుత్వానికి ఏటా కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతున్న రంగం ఆక్వాదే. అయితే దీనికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం లేకపోయినా మొదటి నుంచి రైతులే కష్టనష్టాలను ఎదుర్కొని సాగు చేస్తున్నారు. ఆక్వారంగం అభివృద్ధికి ప్రభుత్వం నామమాత్రం గానే చర్యలు తీసుకుంటుంది. మూడేళ్లుగా రొయ్యల మేత ధరలు పెరుగుతున్న తీరుపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్నారు. లక్ష్యానికి మించి ఉత్పత్తులు సాధిస్తూ రాష్ట్రాన్ని ఆర్థికంగా ముందుకు నడిపిస్తూ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నా నాయకులకు మాత్రం పట్టడం లేదు. వ్యాధుల తీవ్రత, నీటి కొరత, మౌలిక వసతుల లేమి, నూతన పరిజ్ఞానం అందుబాటులో లేక నష్టాలపాలవుతున్నారు. ప్రస్తుతం ఆక్వా రైతులు తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. విదేశాలకు ఎగుమతులు నిలిచిపోవడంతో వ్యాపారులు కొనుగోళ్లు బాగా తగ్గించడం వల్ల మార్కెట్లో రొయ్య ధర దారుణంగా పతనమైంది. విదేశాల నుంచి ఆర్డర్లు లేక ప్రాసెసింగ్ ఎ÷-లాంట్లు, కోల్డ్ స్టోరేజీలు రొయ్యల నిల్వలతో నిండిపోయాయి. రొయ్యల సాగు ఖర్చు బాగా పెరిగిపోయింది. రూ.లక్షల నష్టాలతో రొయ్య రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. జనవరి వరకు ఆగి ఫిబ్రవరి నుంచి పండుగప్ప సాగు చేయాలనే ఆలోచనలో కొంతమంది రైతులున్నారు. ఉమ్మడి జిల్లాలో రొయ్యల సాగు విస్తీర్ణం 1.2 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. వార్షిక ఉత్పత్తి నాలుగు లక్షల టన్నులు. వార్షిక



ఆదాయం రూ.18 వేల కోట్లు. 24 శీతల గిడ్డంగులు ఉన్నాయి. విదేశాలకు ఆర్డర్లు తగ్గడంతో ఆక్వా మార్కెట్ కుదేలైంది. పలు దేశాల్లో రొయ్య దిగుబడులు బాగా వచ్చాయి. దీంతో మన ప్రాంతం నుంచి ఎగుమతులు తగ్గిపోయాయి. మొన్నటి వరకు అధిక వర్షాలు, ప్రస్తుతం చలి వాతావరణం కారణంగా వైరస్‌లు విజృంభించి రొయ్యల దిగుబడులు 50 శాతానికి పడిపోయాయి. ఆర్థికమాంద్యం నేపథ్యంలో యూరోపియన్ దేశాలకు ఎగుమతులు భారీగా క్షీణించాయి. ఎగుమతులు తగ్గడంతో ఆ ప్రభావం రొయ్యల మార్కెట్లపై పడింది.

# సీఎం పర్యటన సందర్భంగా స్కూళ్ల మూసివేత

## డిసెంబర్ 14వ తేదీ రెండో శనివారం సెలవు తీసివేత

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. ప్రయివేటు బడులకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా ప్రయివేటు స్కూళ్ల యాజమాన్యాలు అధికారికంగా పిల్లల తల్లిదండ్రులకు మేసేజ్‌లు పంపారు. ఈ నెల 20న సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటన సందర్భంగా.. మా పాఠశాల వాహనాలను సభకు పంపిస్తున్నాం. ఈ కారణంగా విద్యార్థులకు సెలవులు ప్రకటిస్తున్నాం. డిసెంబర్ 14న రెండో శనివారం రోజున సెలవు ఉండదని, ఆ రోజు పాఠశాలలు పని చేస్తాయని యాజమాన్యాలు పేర్కొన్నాయి. రాజన్న సిరిసిల్ల డీఈవో జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వస్తే స్కూళ్ళు మూయడమేంటి..? అని పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ చేసే నిర్వాకానికి విద్యార్థులు బలవ్వాలా..? అంటూ కాంగ్రెస్ నియతృత్వ పాలన, వికృత చర్యలపై మండిపడుతున్నారు. అర్థం పర్థం లేని కాంగ్రెస్ చేష్టలతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక నిన్న హనుమకొండలో కాంగ్రెస్ సభ జరిగిన విషయం తెలిసిందే. ఈ సభ నేపథ్యంలో హనుమకొండలోని ప్రయివేటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. గతంలో వరంగల్‌కు మోదీ, కేసీఆర్ వెళ్లినప్పుడు కూడా ఏ ఒక్క పాఠశాలకు కూడా సెలవు ప్రకటించలేదు. కానీ రేవంత్ మాత్రం తన సభలకు ప్రయివేటు స్కూళ్ల బస్సులను వాడుకోవడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. కుల గణన కోసం ఒంటి పూట బడులు నిర్వహిస్తున్న రేవంత్ ప్రభుత్వంపై పలువురు నిప్పులు చెరిగిన విషయం తెలిసిందే.



# బిఆర్ఎస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి

## కెసిఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్

## అరెకపూడి గాంధీ రాజీనామా చేసి గెలవాలి: శంభీపూర్ రాజు

**హైదరాబాద్,నవంబర్20తెలుగు వెలుగు:**



బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందని, దానికి నిదర్శనం హైదరాబాద్‌లో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించిందని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. చరిత్రలో కేసీఆర్‌ను తిట్టిన వారు ఎవరు కూడా బాగుపడలేదన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి.. గాంధీ పేరుపెట్టుకున్న గాడ్సే అని శంబిపూర్ రాజు అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన గాంధీ దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ తరుపున పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. ఆల్విన్‌కాలనీ డివిజన్ సీనియర్ నాయకులు ఎర్రవల్లి సతీష్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా శంబిపూర్ రాజు మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 100శాతం విజయాలు సాధించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవ సభ కాదు సంవత్సరికం జరుపుకొంటున్నారని ఎద్దేవ చేశారు. ఏం సాధించారని, ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని సంవత్సర వేడుకలు జరుపుకొంటున్నారని ఆయన ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి మంచి రోజులు వస్తాయని ఎమ్మెల్సీ అన్నారు.కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... రాజకీయ ప్రస్థానం ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్ డివిజన్ల నుంచి మొదలైందని, కౌన్సిలర్‌గా గెలుపొంది కూకట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని గుర్తు చేశారు. నాయకులు మారారే తప్ప... కార్యకర్తలందరూ బీఆర్ఎ?స పార్టీలో నే ఉన్నారని, కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# కార్తీకంలో నిత్య దీపోత్సవాలు

**తిరుపతి,నవంబర్20తెలుగు వెలుగు:**

వైష్ణవం, శైవం, శాక్తేయం తదితర సర్వ సంప్రదాయాలకు కార్తీకమాసం శ్రేష్టమైనది. ఈ మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని స్వామిజీలు ఉద్ఘాటించారు. ఏటా తిరుపతిలో అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం నిర్వహిస్తారు. ఈ యేడు కూడా భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ఇక తిరుమలతో పాటు, పద్మావతి అమ్మవారి దేవాలయ ప్రాంగణాల్లో నిత్యం దీపోతసవం కన్నుల పండువుగా సాగుతోంది. దపాన్ని వెలిగిస్తే మనలోని అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుం దంటారు. పవిత్రమైన కార్తీక మాసంలో దీపోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.శివ కేశవుల వైశిష్ట్యం, దీపం ప్రాముఖ్యత, దీపారాధన వల్ల అజ్ఞానమనే చీకటిని పారద్రోలి ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక జ్ఞానదీపాలు వెలిగించాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఈ సందర్భంగా భక్తులు ప్రార్థిస్తున్నారు. దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగుతుందంటారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని కోరుకుంటారు. కార్తీక పౌర్ణమి రోజున భక్తులతో దీప మంత్రం మూడుసార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో తిరుపతి ప్రాంగణం వెలుగుతో నిండిపోయింది.



# కేసీఆర్ పాలనలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడాం

## కాంగ్రెస్ పాలనలో అనాథలుగా మారారు : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

కేసీఆర్ హయాంలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను, ఇటు గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని నాణ్యతో కూడిన భోజనాన్ని అందించామనాని తెలిపారు. కానీ ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో అవసరమైన పోషకాహారాన్ని కూడా అందించలేకపోతున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు నాణ్యతతో కూడిన భోజనం అందడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం అధ్వాన్నంగా అందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉడకని అన్నం, నీళ్ల చారు, నాణ్యత లేని పప్పును అందిస్తున్నారని తెలిపారు. వారానికి మూడుసార్లు ఇచ్చే గుడ్డు కూడా మాయమైందని గుర్తు చేశారు. విద్యార్థులకు గుడ్ల పంపిణీ ఏడాదిగా నిలిచిపోయిందని, బిల్లులు రాక నిర్వాహకులు అవస్థలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. అంతేకాకుండా మధ్యాహ్న భోజన కార్మికులకు 11 నెలలుగా జీతాల్లేవు. ఇవన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు అని చెప్పారు. పేద విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎలాగూ విద్యాశాఖను పట్టించుకోడు కాబట్టి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్లు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.



# అవ్ని క్లినిక్స్ ఫర్ ఉమెన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన "అవ్ని క్లినిక్స్ ఫర్ ఉమెన్" ను కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నూతన పరిజ్ఞానం అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన "అవ్ని క్లినిక్స్ ఫర్ ఉమెన్" ప్రేమే లక్ష్యంగా సేవయే మార్గంగా మంచి పేరును గడించాలన్నారు.ఈ కార్యక్రమంలో సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ,నదీమ్ రాయ్,సుధాకర్ గౌడ్,జ్ఞానేశ్వర్ ముదిరాజ్,సమ్మయ్య నేత,నరేందర్ రెడ్డి,ఎల్లా గౌడ్,పోలే శ్రీకాంత్,విజయ్ హరీష్,సిద్దిక్,ఫేరోజ్,డాక్టర్లు సాయి హర్షిణి,మనోజ్ఞ,శాలిని దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు..



# ఎనిమిదవ రోజుకు చేరిన ఏపీ అసెంబ్లీ సమావేశాలు

## ప్రశ్నోత్తరాల సమయంలో అయోమయం

**అమరావతి,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. సభ మొదలవగానే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలు చేపట్టారు. అయితే ప్రశ్నోత్తరాల విషయంలో సభలో అయోమయం నెలకొంది. ఒక శాఖకు సంబంధించిన ప్రశ్నలు వేరే శాఖలకు వెళ్లడంపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉభయసభల్లో మంత్రికి ఒకే ప్రశ్న రావడంపైనా మండిపడ్డారు స్పీకర్. ఈ అయోమయానికి కారణం అధికారుల నిర్లక్షమే స్పీకర్ ఆగ్రహించారు. అధికారులు తమ శాఖకు వచ్చిన ప్రశ్నలను వేరే శాఖలకు ఎలా పంపుతారంటూ స్పీకర్ ప్రశ్నించారు. ఇళ్ళ స్థలాల, ఇళ్లు పంపిణీకి సంబంధించిన ప్రశ్న రెవెన్యూకు ఎలా వేస్తారని స్పీకర్ అడిగారు. అధికారులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అలాగే గోదావరి పుష్కరాల పనులు విషయంలో జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడుకు ప్రశ్న వెళ్లింది. ఇదే సమయంలో మండలిలో గాలేరు నగరి, హంద్రీనీవా అనుసంధాన ప్రాజెక్టుపై ప్రశ్న ఇచ్చారు. దీనిపైనా స్పీకర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒకే మంత్రికి ఉభయసభల్లో ఎలా ప్రశ్న వేస్తారనే క్వశ్చన్ చేశారు. ఉభయ సభల్లో మంత్రికి ఒకే సమయంలో ప్రశ్న రావడంపై విస్మయం వ్యక్తం చేశారు. అధికారుల పనితీరుతో ప్రశ్నత్తరాల సమయంలో సభలో కాసేపు అయోమయ పరిస్థితి నెలకొంది.కాగా.. శాసనసభ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు సమాధానం ఇవ్వనున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతిపై సంతాప తీర్మానం చేయనున్నారు. రూల్ 344 కింద కూటమి ప్రభుత్వం 150 రోజుల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శాసన సభలో చర్చించనున్నారు. ఈరోజు సభలో పలు బిల్లులను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నారు. విశాఖ రుషికొండపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై స్వల్పకాలిక చర్చ జరుగనుంది. అలాగే నూతన మద్యం పాలసీపై సభలో మంత్రి కొల్లు రవీంద్ర స్టేట్‌మెంట్ ఇవ్వనున్నారు.




# మాజీ ఐపీఎస్ అధికారిపై పరువు నష్టం దాఖలు చేశా : 

## ఎన్సీపీ నేత సుప్రియా

**ముంబై,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

ఎన్సీపీ నేత సుప్రియా సూలే 2018లో బిట్‌కాయిన్ స్కామ్‌కు పాల్పడినట్లు మాజీ ఐపీఎస్ ఆఫీసర్ రవీంద్ర పాటిల్ ఆరోపించారు. కాంగ్రెస్ నేత నానా పటోల్ కూడా ఆ కుంభకోణంలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఆ అంశంపై బుధవారం సుప్రియా సూలే రియాక్ట్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆమె ఆ అంశంపై మాట్లాడారు. తనపై వచ్చిన ఆరోపణలను సుప్రియా ఖండించారు. మాజీ ఐపీఎస్ ఆఫీసర్‌పై పరువునష్టం కేసు దాఖలు చేసినట్లు ఆమె వెల్లడించారు. అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు సుప్రియా తెలిపారు. 2018లో బిట్‌కాయిన్ స్కామ్ డబ్బులతో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు సూలేపై ఆరోపణలు ఉన్నాయి. అయితే ఓటర్లను దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.



# ఉత్తర భారతంలో క్షీణిస్తున్న గాలిలో నాణ్యత

## ప్రజలకు కళ్లమంటలు, తలనొప్పి వంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు

**న్యూఢిల్లీ,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 450కుపైనే నమోదవుతోంది. తీవ్ర వాయు కాలుష్యంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కళ్ల మంటలు, తలనొప్పి వంటి పలు అనారోగ్య పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో పలు నగరాలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకుంటున్నాయి. దేశంలోని దాదాపు తొమ్మిది నగరాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ చాలా మంచి కేటగిరీలో ఉంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. అతి తక్కువ కాలుష్య నగరాల జాబితాలో మిజోరాంలోని ఐజ్వాల్ తొలి స్థానంలో ఉంది. ఐజ్వాల్‌లో గాలి నాణ్యత సూచీ 26 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు. దీంతో అక్కడి నివాసితులు స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. ఐజ్వాల్ తర్వాత సిక్కింలోని గ్యాంగ్‌టక్, మేఘాలయాలోని షిల్లాంగ్ వరుసగా రెండు, మూడు స్థానాలో నిలిచాయి. ఈ నగరాల్లో ఏక్యూఐ లెవల్స్ వరుసగా 35, 36 వద్ద నమోదయ్యాయి. ఆ తర్వాత అస్సాంలోని గువాహటిలో 40, కర్ణాటకలోని చామరాజనగర్ 41, బాగల్‌కోట్‌లో 42, కేరళ త్రిస్సూర్‌లో 43, అరుణాచల్ ప్రదేశ్‌లోని నహర్లగన్‌లో 51, అస్సాం నాగాన్ నగరంలో ఏక్యూఐ లెవల్స్ 53తో సంతృప్తికరంగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీ అత్యంత కాలుష్య నగరాల్లో తొలి స్థానంలో ఉంది. ఇక్కడ గాలి నాణ్యత సూచీ తీవ్రమైన కేటగిరీలో నమోదైంది. బుధవారం ఉదయం ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 422 వద్ద నమోదైంది. మంగళవారంతో పోలిస్తే.. నేడు ఏక్యూఐ లెవల్స్ 494 నుంచి 422కి పడిపోయింది. అయినప్పటికీ ఇంకా ప్రమాదకర విభాగంలోనే ఉంది.



# ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

## నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరిస్తూ వస్తున్నందుకు ధన్యవాదాలు

గెలిచినా.. ఓడినా ఇక్కడే ఉంటా

ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా

వైసీపీ పాలనలో రాష్ట్రం దివాళా

అప్పుల ఊబిలో తీసుకెళ్లిన జగన్

ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది : ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**అమరావతి, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పు చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగుతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు. వైసీపీ పాలనలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారని.. అప్పులపై లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని అన్నారు. "వైసీపీ పాలనలో నా కుటుంబంపై ఆరోపణలు చేశారు. అధికారం కొత్త కాదు.. కేంద్ర రాజకీయాలు నాకు కొత్త కాదు. రాజకీయ జీవితంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ చూడలేదు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమం మొదలుపెట్టాం. రూ.30 తో మొదలైన పెన్షన్... ఇప్పుడు రూ.4 వేలు చేశాం" అని అన్నారు. పేదల కోసం అనేక సంస్కరణలు, పథకాలు తీసుకొచ్చామని వెల్లడించారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీదే అని అన్నారు. పేదలకు పక్కా ఇళ్లు నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ పాలనలో 120 సంక్షేమ పథకాలు ప్రారంభించామని తెలిపారు. ఏపీలో సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం తనకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 150 రోజులు పూర్తి అయ్యిందని.. 150 రోజుల్లో తమ ప్రభుత్వం చేసిన పనులు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసమే పరితపిస్తా అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో 101 అన్నా క్యాంటీన్‌లు ఉన్నాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని




అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. బెజవాడలో వరద సమయంలో రూ.500 కోట్ల విరాళాలు వచ్చాయని.. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజలు కూడా స్పందించారన్నారు. ఏపీలో బుక్ చేసుకున్న వారందరికీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వేసింది కానీ.. చెత్త ఎత్తలేదని విమర్శించారు. ఏపీలో 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పెరుకుపోయిందని తెలిపారు. "మేం చెత్తపన్ను రద్దు చేశాం.. చెత్తను తీయిస్తున్నాం" అని తెలిపారు. అమరావతి కొనసాగి ఉంటే రాష్ట్రానికి ఆదాయం వచ్చేదని.. అయినా కూడా అమరావతికి పూర్వవైభవం తీసుకువస్తామని స్పష్టం చేశారు. పెట్టుబడులు ఆకర్షించడానికి చేయాల్సిన పనులు చేస్తున్నామన్నారు. వైసీపీ పాలనలో రోడ్లన్నీ గుంతలు పెట్టి వెళ్లారని మండిపడ్డారు. గ్రామాల్లో ఉండాలంటే ప్రజలకు కూడా విరక్తి పుట్టే పరిస్థితి వచ్చిందన్నారు. రోడ్ల గుంతలు పూడ్చడానికి రూ.860 కోట్లు విడుదల చేశామన్నారు. సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు తయారుచేస్తామని వెల్లడించారు. రోడ్ల నిర్మాణానికి వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్నామన్నారు. రూ.75 వేల కోట్లతో ఏపీలో నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయని.. రూ.30 నుంచి 40 వేల కోట్ల పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అమరావతి రైల్వే లైన్‌కు కూడా కేంద్రం సహకరించిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించామని.. పరిశ్రమల కోసం 25 పాలసీలు తీసుకొచ్చామన్నారు. ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఎన్‌టీపీసీ, జెన్‌కో జాయింట్ వెంచర్‌తో విశాఖలో లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టబోతున్నారని.. రూ.65 వేల కోట్ల పెట్టుబడులతో రిలయన్స్ బయోగ్యాస్ రాబోతోందన్నారు. రిలయన్స్ బయోగ్యాస్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. కరుడుగట్టిన నేరస్తులకు ఏపీలో స్థానం లేదన్నారు. ఆడబిడ్డల జోలికి వస్తే ఏం చేయాలో అది చేస్తామని.. ఆడబిడ్డల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వల్లే అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని.. నేరాలు చేస్తే తాట తీస్తామని, దోషులకు శిక్షల విషయంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# తెలుగు జాతి ఉన్నంత వరకు టీడీపీ ఉండాలి

చెన్నైలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

**చెన్నై,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉండాలని ఆ పార్టీకి చెందిన విజయనగరం ఎంపీ, అండమాన్, తమిళనాడు సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్‌చార్జ్ కలిశెట్టి అప్పలనాయుడు ఆకాంక్షించారు. చెన్నై టీడీపీ విభాగం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అన్నానగర్ టవర్ క్లబ్‌లో ప్రారంభించింది. ఇందులో ఎంపీ కలిశెట్టి ముఖ్య అతిథిగా పాల్గొని కీలక ప్రసంగం చేశారు.చెన్నై టీడీపీ ఫోరం సభ్యులు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని, గత ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించారని ప్రశంసించారు.నగరంలోని ప్రజలను చైతన్యవంతుల్ని చేసి పార్టీ సభ్యత్వం తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. టీడీపీలో కార్యకర్త అయిన తనను పార్టీ అధినేత చంద్రబాబు, యువనేత లోకేష్ గుర్తించి, విజయనగరం ఎంపీ స్థానాన్ని తనకిచ్చారన్నారు. పార్టీ మనకు ఏం ఇచ్చిందని కాకుండా, పార్టీకి మనం ఏం చేశామన్నది ముఖ్యమన్నారు. తెలుగు ప్రజల గౌరవ ప్రతిష్ఠలు మరింతగా పెరిగేలా చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తారన్నారు. సామాన్య ప్రజలకు అండగా ఉంటాం: చంద్రశేఖర్ చెన్నైలోని సామాన్య తెలుగు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఒక వారధిగా ఉంటూ సామాజిక బాధ్యతతో కృషి చేస్తామని చెన్నై టీడీపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. చెన్నై నగరంలో అనేక మంది తెలుగు ప్రజలు ఉన్నత స్థితిలో ఉండగా, మరికొందరికి రాజకీయ పలుబడి ఉందన్నారు. కానీ, కింది స్థాయిలో సామాన్య తెలుగు ప్రజలకు ఏదైనా సమస్య వస్తే, దాన్ని పరిష్కరించేవారు, సాయం చేసేవారు లేరన్నారు. ఇలాంటి సమయంలో తాము పార్టీపరంగా కాకుండా, ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ప్రారంభించి సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. చెన్నై నగరంలోని ప్రతి ఒక్క తెలుగువారు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని, టీడీపీ గుర్తింపు కార్డు కలిగివుండటం ఒక గౌరవంగా, హక్కుగా భావించాలన్నారు. పార్టీ మనుగడ సాగించాలంటే కేవలం కార్యకర్తలు ఉంటే సరిపోరని, ఆర్థిక వనరులు కూడా ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ పార్టీకి విరాళాలివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.అండమాన్‌లో డిసైడింగ్ ఫ్యాక్టర్: మాధవ నాయుడు



అండమాన్‌లో టీడీపీ ఒక డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా మారిందని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు మాధవ నాయుడు అన్నారు. గతంలో అక్కడ టీడీపీ ఏ పార్టీకి మద్దతిస్తే ఆ పార్టీ అభ్యర్థి గెలిచారని గుర్తు చేశారు. అలాగే, చెన్నైలో టీడీపీని అభివృద్ధి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేతలు రామాంజనేయులు, మన్నూరు చలపతి, టీటీడీ స్థానిక సలహా మండలి మాజీ సభ్యుడు రవిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నేత కనకాల నిర్మలమ్మ తన పింఛను డబ్బుల నుంచి పార్టీ నిధికి రూ.2 లక్షలు, మన్నూరు చలపతి లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు

ప్రజాగళంలో ఇచ్చిన హామీ మేరకు ఏర్పాటుకు చర్యలు

**అమరావతి,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు కోసం ప్రక్రియ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా గళంలో ఇచ్చిన హామీ మేరకు హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు సర్కార్ పేర్కొంది. ఈ మేరకు సీఎం కార్యాలయం నుంచి న్యాయశాఖకు వచ్చిన లేఖతో ప్రక్రియను న్యాయశాఖ మొదలుపెట్టింది. బెంచ్ ఏర్పాటుకు సంబంధించి హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌కు న్యాయశాఖ కార్యదర్శి సునీత లేఖ రాశారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలు కర్నూల్, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి హైకోర్ట్‌లో దాఖలైన కేసులు వివరాలు ఇవ్వాలని న్యాయశాఖ కార్యదర్శి కోరారు. బెంచ్ ఏర్పాటు చేయాలంటే ఈ నాలుగు జిల్లాల నుంచి 1/3 కేసులు ఉండాలని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర మొత్తం జనాభాలో 4.95 కోట్లు ఉండగా అందులో రాయలసీమలో రీజియన్‌లో 1.59 కోట్ల మంది ఉన్నారని అధికారులు పేర్కొన్నారు. అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో 25 శాతం మంది ఈ రీజియన్‌లో ఉన్నారని ప్రభుత్వం వెల్లడించింది. దేశంలో ఇప్పటికే 7 రాష్ట్రాల్లో హైకోర్ట్ బెంచ్‌లు ఏర్పాటు చేశారని అధికారులు గుర్తుచేశారు. రాయలసీమ రీజియన్ నుంచి నేరుగా రాజధానికి వచ్చేందుకు రవాణా సౌకర్యం కూడా సరిగా లేదని అధికారులు పేర్కొన్నారు. హైకోర్ట్‌లో ఈ రీజియన్ నుంచి వచ్చిన కేసుల్లో రెండు లేదా మూడు ఏళ్ల కంటే పెండింగ్‌లో ఉన్న వివరాలు కూడా ఇవ్వాలని




అధికారులు కోరారు. దీనిపై సమగ్ర సమాచారం ఇవ్వాలని హైకోర్ట్ రిజిస్ట్రార్ జనరల్‌ను న్యాయశాఖ కార్యదర్శి సునీత కోరారు. ఇటీవల న్యాయశాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్ష సమావేశంలో కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు, మంత్రివర్గ సమావేశంలో దీనిపై తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్నట్లు వెల్లడించారు. జూనియర్ న్యాయవాదులకు గౌరవ వేతనం కింద నెలకు రూ.10 వేలు అందిస్తామని చెప్పారు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన ఈ హామీని అమలుచేసే ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి

## కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే

**ముంబై, నవంబర్ 20 తెలుగు వెలుగు:**


దేశంలోని ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకునేలా చట్టం తీసుకురావాలని కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే అన్నారు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మందకొడిగా కొనసాగుతుండటంపై ఆయన స్పందించారు. ఉదయం 11 గంటల వరకు కేవలం 18 శాతం పోలింగ్ మాత్రమే నమోదు కావడంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. ఎన్నికల ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా కొనసాగుతున్నాయని, కానీ ఓటింగ్ శాతం మందకొడిగా సాగుతుండటం ఏం బాగలేదని రాందాస్ అథవాలే వ్యాఖ్యానించారు. ఓటింగ్ శాతం మరింత పెరగాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి వ్యక్తి తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓ చట్టం రూపొందించాలని అభిప్రాయపడ్డారు. 'ఇక ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు ఎవరిది..?' అని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. విజయం తమదేనని ధీమా వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని మొత్తం 288 సీట్లకుగాను 165 నుంచి 170 స్థానాలు అధికార మహాయుతి కూటమి గెలుస్తుందని చెప్పారు. స్పష్టమైన మెజారిటీతో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు.




# మహారాష్ట్రలో ప్రశాంతంగా ఎన్నికలు

**ముంబై, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ బుధవారం కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగనుంది. అయితే, ప్రస్తుతం మహా ఎన్నికలకు పోలింగ్ మందకొడిగా సాగుతోంది. ఓటింగ్ ప్రారంభమై నాలుగు గంటలైనా 20 శాతం కూడా పోలింగ్ నమోదు కాలేదు. ఉదయం 11 గంటల వరకూ 18.14 శాతం మాత్రమే ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. మరోవైపు జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా పోలింగ్ కొనసాగుతోంది. ఇక్కడ పోలింగ్ జోరుగా సాగుతోంది. ఉదయం 11 గంటల వరకూ 31.37 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.




# గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన భవనం

## ప్రమాదం జరక్కుండా కూల్చివేతలు

## పరిహారంచెల్లించి కూల్చాలన్న ఓనర్

**హైదరాబాద్,నవంబర్20తెలుగు వెలుగు:**

నగరంలోని గచ్చిబౌలి సిద్ధిక్‌నగర్‌లో ఒరిగిపోయిన భవనాన్ని జీహెచ్‌ఎంసీ అధికారులు కూల్చివేత చేటపట్టారు. చుట్టుపక్కల భవనాలకు ఎటువంటి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హైడ్రా బాహుబలి జాక్ క్రషర్‌తో అధికారులు భవనాన్ని కూల్చివేస్తున్నారు.అయితే పక్కనే పెద్ద పెద్ద గుంతలు తీయడంతో ఈ భవనం గత రాత్రి ఒక్కసారిగా పక్కకు ఒరగడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భవనం పూర్తిగా డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు. ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులకు రిపోర్టు ఇచ్చారు. ఈ నేపథ్యంలో భవనాన్ని కూల్చివేయాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగానే భవనంలో ఉన్నవారిని ఖాళీ చేయించి కూల్చివేతల ప్రక్రియను మొదలుపెట్టారు. గతంలో బహదూర్‌పూరా, జీడిమెట్లలో కూడా ఇలాంటి ఘటనలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఐదు అంతస్థుల భవనం పక్కకు ఒరగడంతో జీహెచ్‌ఎంసీ టౌన్‌ఎ÷-లానింగ్ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు 50 గజాల్లో ఐదు అంతస్తుల్లో భవనం నిర్మించడంపై జీహెచ్‌ఎంసీ సీరియస్ అయ్యింది. 60శాతం పిల్లర్లు డ్యామేజ్ అయినట్లు ఇంజనీరింగ్ నిపుణులు గుర్తించారు. సెట్ బ్యాక్ లేకుండా పిల్లర్లు తవ్వడం వల్లే పక్కనే ఉన్న ఐదంతస్తుల భవనం ఒరిగినట్లు నిర్ధారించారు. అనుమతి లేకుండా సెల్లార్ తవ్విన యజమానిపై కేసు నమోదు చేశారు.కాగా.. బిల్డింగ్ ఒరిగిపోవడంపై భవన యజమాని స్వప్న మాట్లాడుతూ.. పక్కన కొత్త నిర్మాణం చేసేవాళ్ళు సరిగా పిల్లర్ గుంతలు తీయకపోవడంతో తమ బిల్డింగ్ కుంగిపోయిందన్నారు. అధికారులు మాత్రం తమ బిల్డింగ్ కూల్చుతామంటున్నారన్నారు. మాకు న్యాయం చేసిన తర్వాత మా బిల్డింగ్ కూల్చాలి. ఊర్లో ఉన్న ఆస్తులు అమ్ముకుని ఇక్కడ ఈ బిల్డింగ్ కట్టుకున్నాము. పక్కన కన్‌స్ట్రక్షన్ వాళ్ళు చేసే తప్పు వల్ల మా బిల్డింగ్ కూలుస్తున్నారు' అంటూ స్వప్న ఆవేదన వ్యక్తం చేశారు. గత రాత్రి హైదరాబాద్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. గచ్చిబౌలిలోని సిద్ధిక్‌నగర్‌లో ఐదు అంతస్తుల భవనం ఉన్నట్టుండి పక్కకు ఒరిగిపోయింది. భవనాన్ని చూసి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే భవనంలో ఉన్న వారికి సమాచారం ఇవ్వడంతో వారంతో భయంతో బయటకు పరుగులు తీశారు. ఒరిగిన బిల్డింగ్ పక్కనే ఇంకో నిర్మాణం చేపట్టగా.. పెద్ద పెద్ద గుంతలు తీయడంతో భవనం ఒక్కసారిగా పక్కకు ఒరిగినట్లు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని భవనాన్ని పరిశీలించారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బిల్డింగ్‌లో ఉన్న వారిని హుటాహుటిన ఖాళీ చేయించేశారు. భవనం ఒరిగిన విషయం తెలిసి చుట్టుపక్కల ప్రజలు అక్కడకు చేరుకున్నారు. అలాగే పలువురు ఒరిగిన భవాన్ని వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఈ వార్త ఒక్కసారిగా వైరల్‌గా మారిపోయింది.



# తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

**నవంబర్ 20 తెలుగు వెలుగు:**


ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాజధాని చెన్నై సహా తూత్తుకుడి, తిరునల్వేలి, తిరువావూరు, నాగపట్నం, కరైకల్ సహా పలు జిల్లాల్లో రాత్రి నుంచి ఎడతెరిపిలేని భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా ఐదు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా.. రామనాథపురం, తూత్తుకుడి, తిరునల్వేలి, తెన్కాసి, తిరువారూరు జిల్లాల్లో ఈరోజు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. మరోవైపు కన్యాకుమారి జిల్లాలోని కన్యాకుమారి, పేచిపరై ప్రాంతాల్లోనూ విద్యా సంస్థలకు అధికారులు సెలవు ప్రకటించారు. కరైకల్‌లో పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. తూత్తుకుడిలో మాత్రం కేవలం స్కూల్స్‌కు మాత్రమే సెలవు ఇచ్చారు. కళాశాలలు యథావిధిగా కొనసాగనున్నాయి. రానున్న ఐదు రోజులు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు అలర్ట్ ప్రకటించింది.



# నన్ను చంపేలా ఉన్నారు.. కాపాడండి..?

## కువైట్ నుంచి వీడియో విడుదల చేసిన మహిళ

**అమరావతి, నవంబర్ 20 తెలుగు వెలుగు:**



నన్ను చంపేసేలా ఉన్నారు.. కాపాడండి' అంటూ కాకినాడ జిల్లా, గండేపల్లి మండలం, ఎల్లమెల్లికి చెందిన కుమారి అనే మహిళ కువైట్ నుంచి వీడియో విడుదల చేసింది. కువైట్ వెళ్లి అక్కడ పడుతున్న చిత్రహింసలపై రహస్యంగా వీడియో తీసి తన బంధువులకు పంపింది. 'నాకు సరిగా తిండి పెట్టడంలేదు, చంపేసేలా ఉన్నారు.. నన్ను కాపాడి పిల్లల వద్దకు చేర్చాలంటూ' మహిళ కన్నీటి పర్యంతమవుతోంది. గండేపల్లి మండలం, యల్లమిల్లి గ్రామానికి చెందిన కుమారికి 19 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఈమెకు ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. భర్త వెంకటేశ్ ఐదేళ్ల క్రితం మృతిచెందడంతో సంపాదన చాలక కువైట్ వెళ్లాలని నిర్ణయించుకుని.. పాలకొల్లుకు చెందిన ఎం.సుధాకర్ అనే ఏజెంట్ సహాయంతో కువైట్‌లో ఓ ఇంట్లో పనిమనిషిగా ఉద్యోగంలో చేరింది. కువైట్ వెళ్లిన ఏడు నెలల కాలంలోనే తాను పలు సమస్యలు ఎదుర్కొంటూ, చిత్రహింసలకు గురవు తున్నట్టు వీడియో ద్వారా బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తనను ఎలాగైనా కాపాడాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటోంది. కాగా పొట్ట కూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన ఎందరో తెలుగువాళ్లు మోసపోతున్నారు. అక్కడ కష్టాల్లో కూరుకుపోతున్నారు. ఇలాంటి బాధితులను ఆదుకునేందుకు మంత్రి నారా లోకేశ్ ఆపన్న హస్తఅందిస్తున్నారు. వారి చీకటి జీవితాల్లో వెలుగులు నింపేందుకు సాయం చేస్తున్నారు. తన దృష్టికి వస్తున్న సమస్యలపై వెంటనే స్పందిస్తున్నారు. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఏజెంట్ల ద్వారా మోసపోయి గల్ఫ్‌లో చిక్కుకున్న దాదాపు 20 మందిని స్వస్థలాలకు రప్పించారు. తాము ఇబ్బందుల్లో ఉన్నామని వాట్సాప్, ఎక్స్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా మెసేజ్‌లు పంపిన వారికి అండగా నిలిచారు. ప్రభుత్వ పరంగానే కాక టీడీపీకి అనుబంధంగా పని చేసే ఎన్నారై టీడీపీ బృందాలను రంగంలోకి దించి కష్టాల నుంచి గట్టెక్కించారు. ఇలా లోకేశ్ నుంచి సాయం పొందిన బాధితులు.. ముగిసి పోయిందనుకున్న తమ జీవితాల్లో ఆయన వెలుగులు నింపారని అంటున్నారు.

# ఆస్తిలో వాటా కోసం మామపై ట్రాఫిక్ కానిస్టేబుల్ దాడి..!

**హైదరాబాద్,నవంబర్ 20 తెలుగు వెలుగు:**

ఆస్తి దగ్గర అల్లుడు, మామకు మధ్య మనస్పర్థలు వచ్చాయి. అయితే ఇంట్లో కూర్చుని శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి బదులు రచ్చకెక్కి నానాయాగి చేశాడా అల్లుడు. పైగా అతడు ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా సర్కార్ కొలువు కూడా చేస్తున్నాడు. ఆస్తిలో తనకు వాటా ఇవ్వాల్సిందేనని షాపు వద్ద మామపై పోలీస్ అల్లుడు దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన హైదరాబాద్‌లోని లంగర్‌హౌస్‌లోచోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని లంగర్‌హౌస్‌కి చెందిన కానిస్టేబుల్ ఎండీ షాహిద్ ఖాన్ అనే వ్యక్తి గత కొద్దీ రోజులుగా ఆస్తి విషయమై మామతో గొడవలు పడుతున్నాడు. ఆస్తిలో తనకు కూడా వాటా ఇవ్వాలంటూ ఇందిరా నగర్లో ఉంటున్న మామ అబ్దుల్ వాహిద్‌పై ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు. దీంతో అప్రమత్తమైన అబ్దుల్ వాహిద్ అతడిని అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఇద్దరు ఇలా బహిరంగంగా పట్లుపట్టడం గమనించిన స్థానికులు వారిద్దరిని విడిపించి గొండ సర్దుమనిగేలా చేశారు. దీంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ షాహిద్ ఖాన్ తనకి ఆస్తిలో వాటా ఇవ్వకపోతే మామ కుటుంబ సభ్యులందరి అంతు చూస్తానాంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. తమను ఎవరు ఏమి చేయలేరంటూ మామ అబ్దుల్ వాహిద్ కుటుంబం షాహిద్ ఖాన్‌పై చిందులేశారు. అనతరం తమకు కానిస్టేబుల్ షాహిద్ నుంచి ప్రాణ హాని ఉందంటూ బాధితుడు అబ్దుల్ మోహిద్ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. నిందితుడి పై కేసు నమోదు చేసి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.



# బీఆర్ఎస్‌ను ఎదుర్కొనే ధైర్యం ఉందా

## దమ్ముంటే ఆర్థికస్థితిపై తనతో చర్చ చేయాలి

## సిఎం రేవంత్‌కు మాజీ పిసిసి చీఫ్ పొన్నాల సవాల్

**హైదరాబాద్,నవంబర్20తెలుగు వెలుగు:**



అసెంబ్లీలో బీఆర్ఎస్ ను ఎదుర్కొనే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై తనతో చర్చకు రావాలని సీఎం రేవంత్ కు ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను తిట్టి పోయడం రేవంత్ రెడ్డికి సంబరమా అని ప్రశ్నించారు. రేవంత్ తీరుపై అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అయితే వేదిక ఏదైనా సీఎం రేవంత్ రెడ్డి తీరు మాత్రం మారటం లేదని.. చివరకు అసెంబ్లీ సమావేశాల్లో సైతం ఆయన ఇలాగే మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే భూగర్భ జలాలు పెరిగాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ క్రమంలోనే పంట దిగుబడి సైతం పెరిగిందని పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద రేవంత్ కు అసలు అవగాహన ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క కాదు.. మహావృక్షం అని అభివర్ణించారు. ఆయన్ని అంతం చేయడం సీఎం రేవంత్ వల్ల అవుతుందా? అని మండిపడ్డారు. రేవంత్ లాంటి వాళ్ళు ఎంతో మంది వస్తారు.. పోతారు. బీఆర్ఎస్ మాత్రం అలానే ఉంటుందన్నారు. వరంగల్ లో కాళోజీ కళా క్షేత్రం కేసీఆర్ ప్రభుత్వ హయంలోనే నిర్మాణం అయిందన్నారు. ఆ క్రెడిట్ తీసుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలంటూ చరకలం టించారు. అయితే కేసీఆర్ మొక్క కాదు.. కానీ రేవంతే మొక్క అని ఆయన స్పష్టం చేశారు. అలాంటి మొక్కను వేళ్ళతో పీకేసే రోజు త్వరలోనే వస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ హై కమాండ్ నియమిస్తే వద్దన్నామా? తీసేస్తే కూడా వద్దనమని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పష్టం చేశారు.

# ఛాతీ ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిన స్వామి రామభద్రాచార్య

**డెహ్రాడూన్, నవంబర్ 20తెలుగు వెలుగు:**



తులసీ పీఠాధీశ్వర స్వామి రామభద్రాచార్య తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఛాతీలో ఇన్ఫెక్షన్ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడింది. దీంతో చికిత్స నిమిత్తం రామభద్రాచార్యను డెహ్రాడూన్‌లోని సినర్జీ ఆస్పత్రిలో చేర్పించారు. షుగర్, హార్ట్ పేషెంట్ అయిన స్వామి రామభద్రాచార్య సాధారణ చెకప్‌కు వచ్చినట్లు ఆస్పత్రి వైద్యులు చెప్పారు. తులసీ పీఠాధీశ్వర స్వామి రామభద్రాచార్య ఛాతీ ఇన్ఫెక్షన్ తో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీంతో ఆయన్ని మంగళవారం డెహ్రాడూన్‌లోని సినర్జీ ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షల అనంతరం స్వామి రామభద్రాచార్య ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు తెలిపారు. ఛాతిలో ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆయనకు చికిత్స కొనసాగుతోందని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ స్వామి రామభద్రాచార్య మధుమేహం, గుండె సంబంధిత రోగి. కనుక స్వామి రామభద్రాచార్య రొటీన్ చెకింగ్ కోసం ప్రతి ఆరు నెలలకోసారి డెహ్రాడూన్ వస్తారు. సినర్జీ ఆసుపత్రికి చెందిన డాక్టర్ కృష్ణ అవతార్ .. స్వామీ రామభద్రాచార్య విషయంపై మాట్లాడుతూ ప్రస్తుతం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారని.. రొటీన్ చెకప్ కోసమే వచ్చారని చెప్పారు. చికిత్స అనంతరం ఆయన ఉపశమనం పొందారని అన్నారు. సమాచారం ప్రకారం రామభద్రాచార్యకు అప్పటికే మధుమేహ సమస్య ఉంది. ఇప్పుడు మారుతున్న వాతావరణం కారణంగా.. శ్వాస తీసుకోవడంలో కొంత ఇబ్బంది మొదలైంది. దీంతో డెహ్రాడూన్‌లోని సినర్జీ ఆసుపత్రికి తీసుకెళ్లారు.. స్వామీజీ ఆరోగ్య పరిస్థితి చూసి వైద్యులు అడ్మిట్ చేశారు. అన్ని పరీక్షలు చేసిన అనంతరం సినర్జీ హాస్పిటల్ %వీణ% డాక్టర్ కృష్ణ అవతార్ స్వామీ ఆరోగ్యం విషయంపై మాట్లాడుతూ ఛాతీ ఇన్ఫెక్షన్ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉందని చెప్పారు. ఆసుపత్రిలో చేరిన అనంతరం ఆయన ఉపశమనం పొందారు. అంతేకాదు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య సమస్యలను చెక్ చేస్తామని.. ఇప్పుడు ఆ సమయం ఆసన్నం అయిందని చెప్పారు. స్వామీ ఆరోగ్యాన్ని పరిశీలించిన వైద్యులు అంతా సవ్యంగానే ఉందని ప్రకటించారు. త్వరలో డిశ్చార్జ్ చేస్తామని అన్నారు. మరోవైపు రామభద్రాచార్యులు అనారోగ్యానికి గురయ్యారనే వార్త తెలియడంతో ఆయనతో అనుబంధం ఉన్న భక్తులు ఆందోళనకు దిగారు.

# రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

## హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు

## హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన

**హైదరాబాద్,నవంబర్ 20 తెలుగు వెలుగు**

: హైదరాబాద్ వాసులకు హైఅలర్ట్ .. రాబోయే వారం రోజుల పాటు ఎముకలు కొరికే చలి గ్యారంటీ.. ఇప్పటికే గత రెండు మూడు రోజుల నుంచి సిటీతో పాటు నగర శివారుని కోల్డ్ వేవ్స్ కమ్మేశాయి. ఇదే వెదర్ మరో ఏడెనిమిది రోజుల పాటు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటు చలి..మరోవైపు సీజనల్ వ్యాధులు విజృంభించే ఛాన్స్ ఉండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌పై చలి పగబట్టింది. జంటనగరాల్లో చలి తీవ్రత పెరిగింది. నగరశివారులో గత రెండు, మూడు రోజుల నుంచి కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. ఇది మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఉదయం పూట మార్నింగ్ వాకర్స్, ఇంటి నుంచి బయటకి వెళ్లే ఉద్యోగస్తులు వణికిపోతున్నారు.హైదరాబాద్ నగర శివారులోని ఇబ్రహీంపట్నంలో రికార్డ్ స్థాయిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 12.4, %దీఎజూ%లో 12.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే వారం రోజుల్లో చలి తీవ్ర మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించడంతో జనం వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలితో నరకం చూడటం గ్యారంటీ అని బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అటు దక్షిణ తెలంగాణలో సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో చలి పులి వణికిస్తుంది. సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉష్ణోగ్రత. కొమురంభీం జిల్లా సిర్పూర్ యులో రికార్డ్ స్థాయిలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. గిన్నెదరి 10.3 , తిర్యాణి 10.8, కెరమెరి 12.3, వాంకిడి 12.5, ఆసిఫాబాద్ 12.7 , జైనూర్ 13.7 గా ఉష్ణోగ్రత నమోదయ్యింది. మంచిర్యాల జిల్లా జన్నారంలో 13.5, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ 11.5, బేల 11.9, చాప్రాల 12.1, అర్లి టి 12.1 సెంటిగ్రేట్ ఉష్ణోగ్రత నమోదయింది. మరోవైపు శీతాకాలంలో సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వింటర్‌లో శ్వాసకి సంబంధించిన సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయని హెచ్చరిస్తున్నారు. వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని, హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచిస్తున్నారు. వారం రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ఇటు హైదరాబాద్‌వాసులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలు వణికిపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో భయంతో బెంబేలెత్తిపోతున్నారు.



# అభివృద్ధిని అడ్డుకుంటున్న బిఆర్ఎస్

**లగచర్లలో అధికారులపై దాడులు**

**భూసేకరణ లేకుండా అభివృద్ధి అసాధ్యం**

**భూసేకరణ కుట్రలో కెటిఆర్ ఊచలు లెక్కించాల్సిందే**

**వేములవాడ సభలో సిఎం రేవంత్ ఘాటు వ్యాఖ్యలు**

**వేములవాడ,నవంబర్20తెలుగు వెలుగు:**

తెలంగాణలో సంచలనం సృష్టించిన వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అభివృద్ధికి అడ్డుపడుతోందని.. లగచర్లలో కొందరిని ఉసిగొల్పి కలెక్టర్, అధికారులపై దాడులు చేయించాని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడ్డి కూడా మొలవని భూమిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామంటే అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. నా సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు భూ సేకరణ చేస్తే.. రౌడీ మూకలను తయారు చేసి కలెక్టర్‌ను, అధికారులను కొట్టారు. కేసులు కడితే ఎందుకు కేసులు పెడుతున్నారని ప్రశ్నిస్తున్నారు. కేటీఆర్, హరీష్ రావు వైఖరిని కేసీఆర్ సమర్థిస్తున్నారా.. చెప్పాలన్నారు. పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం మీ ప్రభుత్వ హయాంలో భూ సేకరణ చేయలేదా, అలాగే ఇప్పుడు మేం కొడంగల్‌లో భూసేకరణ చేస్తే మీ కడుపు మంట ఎందుకని నిలదీశారు. గ్రామాల్లో మనకు ఉన్నా ఆత్మ గౌరవం భూమి అనే విషయం నాకు తెల్వదా.. కానీ భూ సేకరణ లేకుండా పరిశ్రమలు ఎలా ఏర్పాటు చేస్తారు..? అభివృద్ధి జరగాలంటే ఎవరో ఒకరు త్యాగం చేయాలి. భూ సేకరణలో భూమి కోల్పోయిన వారిని ఆదుకునేందుకు ల్యాండ్ రేట్‌కు మూడు రెట్లు పెంచి నష్టపరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించా. కేటీఆర్ ఉరుకులాటను గమనిస్తూనే ఉన్నా.. ఇంకా ఎంత దూరం ఉరుకుతారో చూస్తా. భూ సేకరణలో కుట్ర చేసినందుకు కేటీఆర్ ఊచలు లెక్కపెట్టాల్సిందేనని హాట్ కామెంట్స్ చేశారు.



## యాదాద్రి ఆలయ గోపురాలు స్వర్ణమయం..

**బంగారు రేకుల అమరిక పనులకు దేవస్థానం శ్రీకారం**

**యాదాద్రి, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం త్వరలో కొత్త రూపు సంతరించుకోనున్నది. దేవాలయ విమానం గోపురం స్వర్ణమయం కానున్నది. ప్రధాన ఆలయ దివ్య విమాన గోపురానికి బంగారు రేకుల అమరిక పనులకు దేవస్థానం శ్రీకారం చుట్టింది. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. మహా కుంభ సంప్రోక్షణ తర్వాత సీఎం కేసీఆర్ లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని, అందుకు భక్తులందరిని భాగస్వామ్యం భావించారు. మహా కుంభ సంప్రోక్షణ తేదీ ప్రకటించిన రోజే మాజీ సీఎం కేసీఆర్ సహా 22 కిలోల బంగారం ఇచ్చే దాతల వివరాలు ప్రకటించారు. యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య విమాన గోపురాన్ని బంగారు తాపడం కోసం మొదటగా తన కుటుంబం నుంచి కిలో 16 తులాల బంగారం విరాళంగా ప్రకటించారు. కుటుంబంతో కలిసి వచ్చిన కేసీఆర్ కిలో 16 తులాల బంగారాన్ని స్వామివారికి విరాళంగా అందజేశారు. ప్రధాన ఆలయ దివ్య గోపురం స్వర్ణ తాపడానికి మొత్తం 127 కిలోల బంగారు తాపడం కోసం రూ.65 కోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. స్వర్ణ తాపడానికి ఆశించినట్లుగా దాతల నుంచి స్పందన రాలేదు. దాతల నుంచి విరాళాల ద్వారా పదకొండు కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు సమకూరింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. ఆలయ అధికారులతో స్వర్ణ తాపడంపై సమీక్షించారు. ఆలయ హుండీల ద్వారా వచ్చిన 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ సంస్థకు స్వర్ణ తాపడం పనులను అప్పగించారు. స్వర్ణ తాపడం కూలి పనులకు అవసరమైన ఏడు కోట్ల మొత్తాన్ని దేవస్థానం చెల్లిస్తుంది. దివ్య విమాన గోపురానికి అమర్చే బంగారు రేకులను చెన్నై నుంచి ఆలయానికి తరలించారు. బంగారు రేకులను ప్రధాన ఆలయంలో అర్చకులు, అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ గోపురానికి బంగారు రేకులు అమర్చే పనులను ప్రారంభించారు.



## రసాయన పరిశ్రమలో ప్రమాదం

**ఒకరు మృతి....పలువురికి కార్మికులకు గాయాలు**

**హైదరాబాద్,నవంబర్20తెలుగు వెలుగు:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అరోరా ఫార్మా కంపెనీలో ఈ ఉదయం రసాయన ప్రమాదం చోటుచేసుకుంది. బాయిలర్ శుభ్రం చేస్తుండగా రియాక్టర్‌లో రసాయన రియాక్షన్ కారణంగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కార్మికుడు అనిల్ (40) మృతి చెందగా, గోపి (23), శ్రీనివాస్ (25), బలరామ్ (30) అనే ముగ్గురు ఇతర కార్మికులు తీవ్ర గాయాలపాలయ్యారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై యాజమాన్యంపై నిర్లక్ష్యానికి సంబంధించిన ఆరోపణలు వస్తున్నాయి, దీంతో కార్మికులు, కుటుంబ సభ్యులు కంపెనీ ముందు నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా, యాజమాన్యం నుండి బాధితుల కుటుంబాలకు ఏవైనా సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తమైంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.




# ఓటర్ గుర్తింపు కార్డుల తనిఖీలో వివాదం

**ఏడుగురు పోలీసులపై ఇసి వేటు**

**న్యూఢిల్లీ,నవంబర్20తెలుగు వెలుగు:**


ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల్లో ఓటర్ గుర్తింపు కార్డుల తనిఖీలకు సంబంధించి బుధవారం నాడు తలెత్తిన వివాదంపై ఎన్నికల కమిషన్ కొరడా ఝళిపించింది. సమాజ్‌వాదీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఓటర్ గైడ్‌లైన్స్ ఉల్లంఘనకు పాల్పడిన ఏడుగురు పోలీసులను తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ఆదేశాలిచ్చింది. సస్పెండైన వారిలో కాన్పూర్, ముజఫర్‌నగర్ జిల్లాలకు చెందిన చెరో ఇద్దరు అధికారులు, మొరాదాబాద్ నుంచి ముగ్గురు అధికారులు ఉన్నారు. అర్హత కలిగిన ఓ ఒక్కరిని ఓటు వేయకుండా అడ్డుకోరాదు. ఓటింగ్ సమయంలో ఎలాంటి వివక్షను సహించేది లేదు. ఫిర్యాదు అందితే వెంటనే విచారణ ఉంటుంది. దోషిగా తేలితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా జరిగేలా చూడాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ అధికారి, ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఫిర్యాదులు అందిన తక్షణమే చర్యలు తీసుకోవాలని, తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో తెలియజేయాలని కూడా ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్, కతెహారి, ఖైర్, కుందర్కి, కర్హాల్, మజవాన్, మీరాపూర్, ఫుల్పూర్, సిషామౌ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బుధవారం ఉప ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. పోలీసు అధికారులు చట్టవిరుద్ధంగా ఓటర్ కార్డులు, ఆధార్ కార్డులు తనిఖీ చేస్తున్నారని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ ఈసీకి ఫిర్యాదు చేశారు. కొన్ని కమ్యూనిటీలను ఓటు వేయకుండా నిరోధిస్తున్నారని, దీనిపై ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, చాలాచోట్ల తాము ఫిర్యాదులు చేశామని, ఏమి చేసైనా సరే నెగ్గాలని బీజేపీ కోరుకుంటోందని, అధికార యంత్రాగంపై ఒత్తిడి తెస్తోందని ఆరోపించారు.




## ట్రక్కులకు నిప్పు పెట్టిన మావోయిస్టులు

**న్యూఢిల్లీ, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

జార్ఖండ్‌లో బుధవారం రెండో దశ అసెంబ్లీ పోలింగ్ జరుగుతున్నది. అయితే ఆ ఎన్నికలకు ముందే మావోయిస్టులు అయిదు ట్రక్కులకు నిప్పు పెట్టారు. లతేహర్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెరాంజ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న లాత్ అటవీ ప్రాంతంలో రాత్రి 1.30 నిమిషాలకు ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు. లతేహర్‌లో బొగ్గు ప్రాజెక్టు వద్ద రవాణా కోసం వాహనాలకు నిప్పు పెట్టారు. బొగ్గును ఖాళీ చేసి తిరిగి వస్తున్న ట్రక్కులకు నిషేధిత జార్ఖండ్‌లో ప్రస్తుతి కమిటీ నిప్పు పెట్టినట్లు తెలిసింది. ఘటన పట్ల విచారణకు ఆదేశించారు. వాహనాలను దహనం చేసిన కేసులో తనిఖీలు చేపడుతున్నట్లు ఎస్పీ కుమార్ గౌరవ్ తెలిపారు. సంఘటనా స్థలం వద్ద కరపత్రాలను వదలి వెళ్లారు. ట్యూబ్డ్ కోల్ ప్రాజెక్టు వద్ద పనులు సాగాలంటే తమతో చర్చలు జరపాలని ఆ కరపత్రంలో మావోయిస్టులు పేర్కొన్నట్లు ఎస్పీ తెలిపారు



## ముంబైలో ఓటేసిన రకుల్ దంపతులు

**ముంబై,నవంబర్20తెలుగు వెలుగు:**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో నటి రకుల్‌ప్రీత్ సింగ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఆమె తన భర్త జాకీ భగ్నానీతో కలిసి ఓటు వేశారు. ఓటు వేసిన అనంతరం రకుల్ దంపతులు మీడియాతో మాట్లాడారు. తాము ఓటు వేశామని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. దయచేసి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటు వేయడమని చాలా ముఖ్యమని రకుల్ దంపతులు అన్నారు. ఓటు వేయకుండా ఇంట్లో కూర్చుని ప్రభుత్వాలపై మాటిమాటికి ఫిర్యాదులు చేయడం కరెక్టు కాదని చెప్పారు. ఓటు వేసిన వారికే ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉంటుందని పేర్కొన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. పోలింగ్ కేంద్రాల దగ్గర ఏర్పాట్లు చాలా బాగున్నాయని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేసి వచ్చేలా అవకాశాలు కల్పించారని రకుల్ దంపతులు చెప్పారు. కాగా మహారాష్ట్రలో మొత్తం 288 స్థానాలకు ఇవాళ ఒకే విడతలో పోలింగ్ జరుగుతున్నది. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు.



# చుక్కా రామయ్యకు సిఎస్ జన్మదిన శుభాకాంక్షలు

**హైదాబాద్,నవంబర్20తెలుగు వెలుగు:**

ప్రముఖ విద్యావేత్త, పూర్వ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్య జన్మదినం సందర్భంగా ఆయకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పలువురు నేరుగా అయయను కలసి శుభాకాంక్షలు తెలిపాఉ. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉదయం పూర్వ ఎమ్మెల్సీ డాక్టర్ చుక్కా రామయ్యను ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు విద్యార్థులు తెలంగాణకుచెందిన ప్రముఖులు చుక్కాకు శుభాకాంక్షలు తెలిపారు.



## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

**బైక్‌ను ఢీకొట్టిన బీడబ్ల్యూ కారు**

**ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టు**

**చెన్నై, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

ఓ బీఎండబ్ల్యూ కారు బైక్‌ను ఢీ కొట్టి కొట్టడంతో ఓ వీడియో జర్నలిస్ట్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి తమిళనాడు చెన్నైలో చోటుచేసుకుంది. పాండి బజార్‌కు చెందిన ప్రదీప్ కుమార్.. ప్రముఖ తెలుగు న్యూస్ ఛానెల్‌లో కెమెరామెన్‌గా పనిచేస్తున్నాడు. పార్ట్‌టైమ్‌గా రాత్రి సమయంలో ర్యాపిడో డ్రైవర్‌గానూ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి రైడ్‌లో ఉన్న సమయంలో అతడి బైక్‌ను మధురవాయల్ తాంబరం ఎలివేటెడ్ బైపాస్‌పై వేగంగా వెళ్తున్న బీఎండబ్ల్యూ కారు వెనుక నుంచి బలంగా ఢీ కొట్టింది. అనంతరం అలాగే వంద మీటర్ల వరకూ ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ప్రదీప్ కుమార్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. అక్కడ పూర్తిగా ధ్వంసమైన బైక్‌ను గుర్తించారు. ప్రమాదం జరిగిన వంద మీటర్ల దూరంలో కుమార్ డెడ్‌బాడీని గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కారు డ్రైవర్ కోసం గాలింపు చేపట్టారు.




# వరంగల్ జిల్లాలో ఎస్బీఐ బ్యాంకుకు కన్నం..

**రూ.13 కోట్ల విలువ చేసే బంగారం లూటీ**

**వరంగల్, నవంబర్ 20 తెలుగు వెలుగు:**

వరంగల్ జిల్లాలోని ఓ ఎస్బీఐ బ్రాంచ్‌లో భారీ దోపిడీ జరిగింది.. దొంగలు బీభత్సం సృష్టించారు.. సోమవారం రాత్రి దొంగలు బ్యాంకు వెనుక ఉన్న కిటికీని గ్యాస్ కట్టర్ తో కట్ చేసి బ్యాంకులోకి చొరబడ్డారు.. అనంతరం దుండగులు భారీ ఎత్తున 19 కిలోల బంగారం అపహరించుకువెళ్లారు. బ్యాంక్ సిబ్బంది సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. భారీ దొంగతనం కేసులో నిందితుల కోసం వేట కొనసాగుతోంది.. ఈ భారీ దోపిడీ వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండల కేంద్రం లోని సీబీఐ బ్రాంచ్ లో సోమవారం అర్ధరాత్రి జరిగింది.. బ్యాంకులో బంగారం నిల్వ ఉన్న లాకర్లను మాత్రమే పగలగొట్టి లాకర్లలో ఉన్న బంగారాన్ని దొంగిలించారు. ఎప్పటిలాగే బ్యాంకు తెరిచిన అధికారులకు లాకర్లు పగలగొట్టి ఉండడంతో నివ్వెరబోయారు. బ్యాంకులో భారీ ఎత్తున దోపిడీ జరిగినట్లు నిర్ధారించుకొని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ ఆధారాలను సేకరించారు. ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. అయితే.. లాకర్లలో భద్రపరచిన 19 కిలోల బంగారం మొత్తం దోపిడీకి గురి కావడం పట్ల.. ఇంటి దొంగల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సుమారు 13 కోట్ల రూపాయల విలువగల బంగారం అపహరణకు గురైనట్లు పేర్కొంటున్నారు. బ్యాంకులో దొంగతనం జరిగిన విషయం బయటకు తెలియడంతో బ్యాంకులో బంగారాన్ని కుదువపెట్టి లోన్లు తీసుకున్న బాధితులు, లాకార్లలో బద్రపర్చుకున్న వారు ఆందోళన చెందుతున్నారు.. పోలీసులు, బ్యాంక్ అధికారుల నుండి వివరాలు సేకరిస్తున్నారు.లాకర్‌లో బంగారం చోరీ విషయం తెలిసి 474 మంది ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. చోరీకి గురైన బంగారం విలువ దాదాపు 13 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.. బాధితులు బ్యాంక్ వచ్చి ఆందోళన చేస్తుండటంతో టెన్షన్ వాతావరణం నెలకొంది.. అయితే బ్యాంక్ వెనుక భాగంలో కిటికీని గ్యాస్ కట్టర్ తో కట్ చేసిన దొంగలు లోపలికి ప్రవేశించిన వెంటనే సీసీ కెమెరా హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేశారు.. లాకర్ లను పగులగొట్టి బంగారం లూఠీ చేశారు.. సీసీటీవీ డీవీఆర్‌లను సైతం ఎత్తుకెళ్లారు. ఇది అంతర్ రాష్ట్ర దొంగల పనా..? లేక ఇక్కడి వారే దోపిడీకి బరితెగించారా..? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది..ఇదిలాఉంటే.. ఇదే తరహాలో కర్నాటక దవణగెరె జిల్లాలోని బ్యాంక్‌లో చోరీ జరిగింది.. ఈ దోపిడీ కూడా ఆ దొంగల ముఠా పనిగా భావిస్తున్నారు పోలీసులు.. నాలుగు స్పెషల్ టీమ్స్‌ను దర్యాప్తు కోసం రంగంలోకి దించి.. దర్యాప్తును వేగవంతం చేశారు.




Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690